



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు






CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 15 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 257 / పేజీలు : 8 / వెల : రూ.5/-


## ఫాక్స్‌కాన్ విస్తరణకు

# పచ్చజెండా


**మరో 60 ఎకరాల భూమి కేటాయింపు**

- కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- వచ్చే నెలలోనే ఉత్పత్తుల ప్రారంభం

2లో

**హైదరాబాద్:** ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'హెూన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సుముఖత వ్యక్తంచేసింది. ఈ సంస్థ ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో 120 ఎకరాల్లో ఉత్పత్తుల ప్రారంభం వైపు అడుగులేస్తోంది. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... కొంగరకలాన్‌లో నిర్మాణంలో ఉన్న ఫాక్స్‌కాన్ సంస్థను సందర్శించారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలపై సంస్థ ప్రతినిధులతో అక్కడే సమీక్ష నిర్వహించారు. ఫాక్స్ కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ సీఈవో, ఛైర్మన్ సిడ్నీ ల్యూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరుతూ, ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీల విభాగాల్లో ఉన్న అవకాశాలను ఆయనకు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు, నూతన ఆవిష్కరణలకు అనుకూల వాతావరణంతోపాటు సాంకేతిక నిపుణులు, మానవ వనరుల లభ్యత అధికంగా ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందని, పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడంలో సర్కారు అంకితభావంతో, చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "సంస్థ ఉత్పత్తులను వచ్చే నెల(నవంబరు)లోనే ప్రారంభించడానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాం. చైనా నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన కొందరు సాంకేతిక నిపుణులకు వీసాలు లభించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని అత్యాధునిక పరికరాలను చైనా నుంచి దిగుమతి చేస్తున్నాం. వాటికి కస్టమ్స్ శాఖతో ఇబ్బందులు ఉత్పన్నం అవుతున్నాయి. కంపెనీ విస్తరణకు ప్రస్తుతమున్న 120 ఎకరాలు సరిపోవు. మరో 60 ఎకరాల భూమి అవసరం





ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'హెూన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సుముఖత వ్యక్తంచేసింది.

## బంగాళాఖాతంలో నేడు

# తీవ్ర అల్పపీడనం

**పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రత వేగంగా పెరుగుతోంది**

**వివిధ ఏజెన్సీల అంచనాలు...విపత్తు బృందాలు సిద్ధం: హెూం, మున్సిపల్ మంత్రులు**

**అన్ని శాఖలూ అప్రమత్తం: సీఎస్**

**విశాఖపట్నం:** ఆగ్నేయ బంగాళాఖాతంలో సోమవారం తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. తర్వాతి 48 గంటల్లో మరింత బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా తీరాల వైపు కదులుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో గురువారం వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు స్టెల్లా తెలిపారు. 'దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయి. బుధవారం రెండు, మూడు చోట్ల అత్యంత భారీ వర్షాలకు అవకాశముంది. తీర ప్రాంత జిల్లాల్లో గంటకు గరిష్ఠంగా 55



నెల్లూరులో సోమవారం జలమయమైన రహదారి

కి.మీ. వేగంతో గాలులు వీస్తాయి' అని వివరించారు. గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు తిరిగి రావాలని సూచించారు. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం (సీడబ్ల్యూసీ) రాష్ట్ర ప్రభుత్వం, అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసింది.

**వివిధ ఏజెన్సీల అంచనాలు...** బంగాళాఖాతంలో

..2వ పేజీలో

## ఏపీ రోడ్ల అభివృద్ధికి...

# రూ.400 కోట్లు

**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**

ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కి.మీ. పొడవైన 13 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుంచి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ సోమవారం ఎక్స్‌లో వెల్లడించారు.

2



## సిండికేట్ల రూపంలో కోట్లు

# కొల్లగొడుతున్నారు

**వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు..**

ఏపీలో లిక్కర్ షాపుల టెండర్లపై మాజీ సీఎం జగన్ ఘాటు ఆరోపణలు చేశారు. లిక్కర్ మాఫియాకు ఏపీ అడ్డాగా మారిందన్నారు. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి సీఎం చంద్రబాబే అంటూ విమర్శలు గుప్పించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వైన్ షాపుల టెండర్ల ప్రక్రియపై విపక్షాలు ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నాయి. అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రయివేటుకు, మీవారికి అప్పగించాలన్న మీ నిర్ణయం అవినీతికోసం వేసిన స్కెచ్ కాదా? మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటుచేసి షాపులను కొట్టేయడం నిజం కాదంటారా? రానున్న ఐదేళ్లలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లతో మద్యం అమ్మి, మీరు అనుమతిచ్చిన డిస్టలరీల ద్వారా అమ్మకాలు భారీ స్థాయిలో పెంచేసి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచిన మాట వాస్తవం కాదా.. అంటూ సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఎక్స్‌లో ఘాటు ఆరోపణలు చేశారు మాజీ సీఎం

..2వ పేజీలో

## ఆకర్షణీయ ఆకృతులు.. అద్భుతంగా...

# అమరావతి

## రాజధానిలో ఐకానిక్ భవనాలు

- అప్పటి డిజైన్‌లతోనే హైకోర్టు, శాసనసభ, సచివాలయ భవనాలు
- ప్రభుత్వ నిర్ణయం.. మళ్లీ ముందుకొచ్చిన నార్మన్ ఫోస్టర్!

జగన్ ప్రభుత్వం ముప్పు తిప్పలు పెట్టినా..!... 2019కి ముందు తెదేపా హయాంలో అమరావతి నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రఖ్యాత సంస్థలేవీ... ఇప్పుడు మళ్లీ ఆ అవకాశం వస్తే వదులుకోవడానికి సిద్ధంగా లేవు. నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ మళ్లీ అమరావతి నిర్మాణంలో భాగస్వామి అయ్యేందుకు ఆసక్తి చూపడమే ఇందుకు నిదర్శనం. జగన్ ప్రభుత్వంలో అనేక చేదు అనుభవాల్ని ఎదుర్కొన్న విదేశీ సంస్థల్లో నార్మన్ ఫోస్టర్ కూడా ఉంది. వైకాపా ప్రభుత్వం...నార్మన్ ఫోస్టర్ వంటి సంస్థల్నీ అనేక ఇబ్బందులు పెట్టింది. వారితో సీఆర్‌డీఏ చేసుకున్న ఒప్పందాల్ని కాలరాసింది. నార్మన్ ఫోస్టర్ సంస్థకు బకాయిలు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టింది. చివరకు బకాయిలు వసూలు చేసుకోవడానికి నార్మన్ ఫోస్టర్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అన్ని వేధింపులు ఎదుర్కున్న తర్వాత కూడా నార్మన్ ఫోస్టర్ సంస్థ... మళ్లీ ముందుకు వస్తుందని సీఆర్‌డీఏ అధికారులు ఊహించలేదు. కానీ ప్రీబిడ్ మీటింగుకు హాజరవడంతో...ఆ సంస్థ ఆసక్తిగా ఉందన్న విషయం తెలిసింది. ఆ సంస్థ ప్రీబిడ్ మీటింగుకు మాత్రమే హాజరైందా? బిడ్ కూడా దాఖలు చేసిందా అన్న విషయంలో స్పష్టత లేదు. ఒక వేళ ఆ సంస్థ బిడ్ వేసి, దానికే టెండరు ఖరారైతే సమయం కలిసి వస్తుందని సీఆర్‌డీఏ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**అప్పట్లో ఆకృతులు ఇలా..!**

అప్పట్లో శాసనసభ భవనాన్ని బోర్లించిన లిల్లీపువ్వు ఆకారంలో, హైకోర్టు ఆకృతిని బౌద్ధ స్తూపం స్ఫూర్తితో రూపొందించారు. సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాలను ఐదు టవర్లుగా...డయాగ్రిడ్ విధానంలో నిర్మించాలనుకున్నారు. అప్పటి అంచనాల ప్రకారం వాటి నిర్మాణ వ్యయం రూ.11,752 కోట్లు. శాసనసభ భవనం నిర్మితప్రాంతం 11.67 లక్షలు, హైకోర్టు భవనం నిర్మిత ప్రాంతం 16.85 లక్షలు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాల నిర్మిత ప్రాంతం 68.88 లక్షల చదరపు అడుగులు. అప్పట్లో హైకోర్టు, సచివాలయ భవనాల నిర్మాణానికి టెండర్లు పిలిచి, పనులు అప్పగించారు. పునాదుల నిర్మాణం పూర్తయింది. వాటి పునాదులకు అప్పట్లో రూ.330 కోట్లు వరకు ఖర్చయింది. శాసనసభ భవనానికి శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత జగన్ ప్రభుత్వం పనులు నిలిపేసింది.

> రాజధాని అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాల ఆకృతులను మార్చరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనా నగర ప్రణాళికతో పాటు, ఆ ఐకానిక్ భవనాలకు ఆకృతుల్ని 2018లో లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ రూపొందించింది.



**అమరావతి :** రాజధాని అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాల ఆకృతులను మార్చరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనా నగర ప్రణాళికతో పాటు, ఆ ఐకానిక్ భవనాలకు ఆకృతుల్ని 2018లో లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ రూపొందించింది. రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చి, రాజధాని నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించాక... ఐకానిక్ భవనాల ఆకృతులపై ఉన్నతస్థాయిలో చర్చ జరిగింది. దాదాపు ఆరేళ్ల క్రితం రూపొందించిన ఆ ఆకృతుల్లో ఇప్పుడేమైనా మార్పులు చేయాలా అన్న కోణంలో చర్చించారు. వాటి బాహ్య ఆకృతుల్లో ఎలాంటి మార్పులూ చేయరాదని, అవసరమైతే అంతర్గతంగా కొన్ని మార్పులు చేయాలన్న అభిప్రాయానికి వచ్చారు. వాటిని మారిస్తే మరో ఏడాదిన్నర సమయం వృథా అవుతుందన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పైగా హైకోర్టు, సచివాలయం టవర్ల పునాదుల నిర్మాణం ఇప్పటికే



పూర్తయినందున...ఇప్పుడు ఆకృతులను మార్చాలనుకోవడం సరికాదన్న అభిప్రాయానికి వచ్చింది. హైకోర్టు భవన ఆకృతులకు సంబంధించి హైకోర్టు న్యాయమూర్తులతో ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు సమావేశమై, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మరోపక్క ఐకానిక్ భవనాల డిజైన్లకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఆర్కిటెక్ట్ నియామకానికి సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. లండన్ సంస్థ నార్మన్ ఫోస్టర్ ప్రతినిధులు కూడా ప్రీబిడ్ మీటింగుకు హాజరయ్యారు. ఆ సంస్థ కూడా బిడ్ దాఖలు చేసి ఉంటుందని సీఆర్‌డీఏ అధికారులు భావిస్తున్నారు. మరో మూడు నాలుగు రోజుల్లో బిడ్‌లు తెరిచి ఆర్కిటెక్ట్‌ను ఖరారు చేయనున్నారు. హైకోర్టు, సచివాలయ భవనాల పునాదులు పటిష్ఠంగానే ఉన్నాయని చెన్నై ఐఐటీ నిపుణులు సర్టిఫై చేయడంతో ఆ భవనాల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోంది.

# బంగాళాఖాతంలో నేడు తీవ్ర అల్పపీడనం



ఏర్పడిన అల్పపీడనం తీవ్రత వేగంగా పెరుగుతోందని ఐఎండీ జీఎఫ్ఎస్ (గ్లోబల్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్) అంచనా వేస్తోంది. బుధవారం నాటికి తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది, చెన్నైకి దక్షిణంగా తీరం దాటవచ్చని సూచించింది. తీరం దాటిన తర్వాత బలహీనపడి, అరేబియా సముద్రంలోకి వెళ్లి మళ్లీ అతి తీవ్రతుపానుగా బలపడుతుందనే అంచనాలున్నాయి. ఇది కేవలం అల్పపీడనంగానే దక్షిణ కోస్తాలో తీరం దాటొచ్చని కొన్ని వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై బుధవారం నాటికి స్పష్టత వస్తుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అరేబియా సముద్రంలో వాయుగుండం కొనసాగుతోంది. ఇది ఒమన్ తీరం వైపు కదులుతోంది. రానున్న 24 గంటల్లో తీవ్ర అల్పపీడనంగా బలహీనపడనుంది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, అన్నమయ్య జిల్లాల్లో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు నెల్లూరు జిల్లా కొడవలూరులో 11 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఇదే జిల్లాలోని ఇసకపల్లి-10.9, కావలి-10.6, బుచ్చిరెడ్డిపాలెం-9.7, దగదర్తి-9.3, బాగోలు-8.6, తిరుపతి జిల్లా చింతవరంలో 8.2 సెం.మీ వర్షం కురిసింది.

**విపత్తు బృందాలు సిద్ధం: హోం, మున్సిపల్ మంత్రులు**

**నెల్లూరు:** అల్పపీడనం నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడామని, సెలవులో ఉన్న అధికారులు విధుల్లోకి రావాల్సిందిగా సూచించామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 'ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముంపునకు ఆస్కారమున్న ప్రాంతాలకు ముందుగానే పంపిస్తాం. తుపాను షెల్టర్లను సిద్ధం చేస్తున్నాం. కర్నూలు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల్లో జిల్లా కేంద్రాలతో పాటు ప్రతి మండలంలోనూ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేస్తాం. డ్రోన్లను సిద్ధం చేశామ'ని అనిత వివరించారు. నెల్లూరు నుంచి మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ అన్ని నగరాలు, పట్టణాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**అన్ని శాఖలూ అప్రమత్తం: సీఎస్**

వర్షాల నేపథ్యంలో పోలీసు, పంచాయతీరాజ్, జలవనరులు, ఆర్అండ్‌బీ శాఖల సిబ్బందిని అప్రమత్తం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్‌ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా జిల్లా కలెక్టర్లకు సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి వారు అధికారులతో సమీక్షించారు.

# ఫాక్స్‌కాన్ విస్తరణకు పచ్చజెండా

**(మొదటిపేజి తరువాయి)** అవుతుంది" అని వారు వెల్లడించారు. దాంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సానుకూలంగా స్పందించారు. కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఎవరితో మాట్లాడితే పనులు పరిష్కారమవుతాయో సంబంధిత విభాగాలను సత్వరమే సంప్రదించాలని అధికారులను ఆదేశించారు. ఫాక్స్‌కాన్ కంపెనీ విస్తరణకు మరో 60 ఎకరాల భూమిని కేటాయించడానికి సానుకూలత వ్యక్తంచేశారు. కంపెనీకి మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు తమ ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, ఫాక్స్‌కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీ రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు

### కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి

**ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కి.మీ. పొడవైన 13 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుంచి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ సోమవారం ఎక్స్‌లో వెల్లడించారు.**

**దిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కి.మీ. పొడవైన 13 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుంచి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ సోమవారం ఎక్స్‌లో వెల్లడించారు. గుంటూరు-నల్లపాడు రైల్వే మార్గంలో రూ.98 కోట్లతో శంకర్ విలాస్ ఆర్వోబీని 4 వరుసలతో నిర్మించడానికి ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్రమంత్రిని కలిసి రాష్ట్ర అవసరాల గురించి చర్చించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

# అబ్బా.. నక్క తోక తొక్కాడు..


### ఒక వ్యక్తికి ఎన్ని షాపులు చిక్కాయంటే

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సోమవారం లాటరీ డ్రా ద్వారా వైన్ షాపుల కేటాయింపునకు సంబంధించిన 86 శాతం ప్రక్రియను పూర్తి చేసింది. మొత్తం 3396 నోటిఫైడ్ షాపుల్లో మధ్యాహ్నం 1 గంట వరకు 2917 షాపులను కేటాయించగా, మిగిలిన 479 పెండింగ్‌లో ఉన్నాయి. తిరుపతిలో మొత్తం 227 షాపుల్లో అత్యధికంగా 197 షాపులను కేటాయించగా, ఆ తర్వాత నెల్లూరు జిల్లాకు చెందిన 182 షాపులను అధికారులు కేటాయించారు. విశాఖపట్నంలో 155 దుకాణాల కేటాయింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. దీని తర్వాత ప్రకాశం జిల్లాలో 171 దుకాణాలకు గాను 155 దుకాణాలు వచ్చాయి. పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కోనసీమ, కృష్ణా, గుంటూరు సహా 13 జిల్లాల్లో ఈ ప్రక్రియ పూర్తయింది. సంబంధిత జిల్లాల్లో కలెక్టర్, ఇతర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో వైన్ షాపులను కేటాయించేందుకు లాట్ డ్రా సజావుగా జరిగేలా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే ఈ లాటరీ కొందరికి చాలా కలిసొచ్చింది. ముఖ్యంగా అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులుకి 5 దుకాణాలు దక్కించుకున్నారు. .ధర్మవరం మున్సిపాలిటీలో దుకాణం 1, 4.. ధర్మవరం రూరల్‌లో 12, ముదిగుబ్బ మండలంలో 19, బత్తలపల్లి మండలంలో 14వ నంబర్ దుకాణాలు దక్కాయి. ఒక్కటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఐదు ఒకే వ్యక్తికి రావడం అందర్నీ ఆశ్యర్యానికి గురిచేసింది.

### తీవ్ర విషాదం.. దాహం తీర్చాల్సిన నీరే..

# ప్రాణం తీసింది.. ?

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటలో కలుషిత నీరు కలకలం రేపింది. కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందగా.. 30మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. మిషన్ భగీరథ నీరు సరఫరా ఆగిపోవడంతో కొద్దిరోజులుగా గ్రామంలోని రెండు కాలనీల ప్రజలు ఓ బావి నీటిని వినియోగించారు. దాంతో.. తీవ్ర అనాగోగ్యం



పాలయ్యారు. అస్వస్థతకు గురైనవారిని సంగారెడ్డిలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటలో కలుషిత నీరు కలకలం రేపింది. కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందగా.. 30మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. మిషన్ భగీరథ నీరు సరఫరా ఆగిపోవడంతో కొద్దిరోజులుగా గ్రామంలోని రెండు కాలనీల ప్రజలు ఓ బావి నీటిని వినియోగించారు. దాంతో.. తీవ్ర అనాగోగ్యం పాలయ్యారు. అస్వస్థతకు గురైనవారిని సంగారెడ్డిలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఇంటికి ఒకరిద్దరు చొప్పున అస్వస్థతకు గురవ్వడంతో 50మందికి పైగా అనారోగ్యం పాలై ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. ఊళ్లో ఉన్న బావి నీరు తాగడంతోనే ఈ సమస్య వచ్చిందన్నారు. మంచినీటి ట్యాంక్ దగ్గర అపరిశుభ్రంగా ఉందని, లీకేజీ సమస్య ఉందని చెప్పినా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

## బంగారు సింహాసనంపై.. బొబ్బిలి రాజుగారు..

### అద్దాల బీరువాల్లో వారు వాడిన కత్తులు

వందల ఏళ్లు గడిచినా నేటికీ చారిత్రాత్మక బొబ్బిలి యుద్ధం గురించి గొప్పగా చెబుతూనే ఉంటారు. 1757లో జరిగిన బొబ్బిలి యుద్ధం విజయనగరం గజపతిరాజులకు, బొబ్బిలి



రాజులకు మధ్య హోరా హోరీగా జరిగింది. ఆ యుద్ధంలో బొబ్బిలి రాజులతో పాటు విజయనగర సంస్థాన యోధులు కూడా ప్రాణాలు వదిలారు. నాడు జరిగిన బొబ్బిలి యుద్ధం బొబ్బిలి వీరుల శౌర్య పరాక్రమాలకు చిహ్నంగా నిలుస్తుంది. వందల ఏళ్లు గడిచినా నేటికీ చారిత్రాత్మక బొబ్బిలి యుద్ధం గురించి గొప్పగా చెబుతూనే ఉంటారు. 1757లో జరిగిన బొబ్బిలి యుద్ధం విజయనగరం గజపతిరాజులకు, బొబ్బిలి రాజులకు మధ్య హోరాహోరీగా జరిగింది. ఆ యుద్ధంలో బొబ్బిలి రాజులతో పాటు విజయనగర సంస్థాన యోధులు కూడా ప్రాణాలు వదిలారు. నాడు జరిగిన బొబ్బిలి యుద్ధం బొబ్బిలి వీరుల శౌర్య పరాక్రమాలకు చిహ్నంగా నిలుస్తుంది. అనంతరం బొబ్బిలి రాజవంశీయులు తిరిగి తమ సంస్థానాన్ని పునర్నిర్మించుకున్నారు. ఆ తర్వాత కూడా సుదీర్ఘకాలం పాటు బొబ్బిలి రాజులు బొబ్బిలి ప్రాంతాన్ని పాలించారు. నాడు బొబ్బిలిని పాలించిన సమయంలో రాజులు వాడిన తుపాకీలు, బడిసెలు, విల్లులు, కత్తులు, పదునైన ఆయుధాలతో పాటు రాజులు ఉపయోగించిన సింహాసనం, విదేశాల నుండి తెప్పించిన పరికరాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా బొబ్బిలి కోటలో దర్శనమిస్తాయి.

# సిండికేట్ల రూపంలో కోట్లు కొల్లగొడుతున్నారు

**(మొదటిపేజి తరువాయి)** జగన్‌మోహన్ రెడ్డి.. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా చంద్రబాబు ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఏపీ సర్కార్ తెచ్చిన కొత్త లిక్కర్ పాలసీతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని ఆ పోస్ట్‌లో జగన్ పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించి, దీనికోసం క్వాలిటీని తగ్గిస్తూ, ఇంకోవైపు అమ్మకాలు విపరీతంగా పెంచేసి, తద్వారా డిస్టలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారన్నారు జగన్. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారంటూ ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పని చేసే 15 వేలమంది సిబ్బంది రోడ్డున పడ్డారని, వాళ్ల సంగతేంటని ఆ పోస్ట్‌లో జగన్ ప్రశ్నించారు. ఈ చర్యలను చంద్రబాబు సర్కార్ సరిదిద్దుకోకపోతే ప్రజల తరఫున ఉద్యమిస్తామంటూ ఆ పోస్ట్‌లో జగన్ పేర్కొన్నారు.

**మాజీ సీఎం జగన్ ట్వీట్ ..** 1.లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి మీరు కాదా చంద్రబాబుగారూ? అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రయివేటుకు, మీవారికి అప్పగించాలన్న మీ నిర్ణయం అవినీతికోసం వేసిన స్కెచ్ కాదా? ఇదిలాఉంటే.. ఏపీలో



లిక్కర్ షాపుల కేటాయింపు ప్రక్రియ జాతరలా జరిగింది. దరఖాస్తుదారుల సమక్షంలో.. సీసీ కెమెరాల నిఘాలో.. లక్కీ డ్రా తీశారు అధికారులు. షాపుల వారీగా వచ్చిన దరఖాస్తులకు నెంబర్లు కేటాయించి.. అందరి సమక్షంలో లక్కీ డిప్ తీశారు. షాపులు దక్కించుకున్న వారికి అధికారులు లైసెన్స్‌లు ఇచ్చారు. షాపుల దక్కించుకున్న వారిచేత అప్పటికప్పుడే లైసెన్స్ ఫీజును వసూలు చేశారు అధికారులు. అక్కడే క్యాష్ కౌంటింగ్ మెషీన్లతో లెక్కించి.. ఖజానాలో డిపాజిట్ చేశారు. ఈ నెల 16 నుంచి.. అంటే వచ్చే బుధవారం నుంచే ఏపీలో కొత్త లిక్కర్ విధానం అమల్లోకి రానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3వేల 396 మద్యం దుకాణాలకు 89వేల 882 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి 17వందల 97 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇక లైసెన్స్ ఫీజుల రూపంలోనూ ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చింది.

### పల్లె పండుగకు శ్రీకారం చుట్టిన

# ఏపీ ప్రభుత్వం..

### ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు

**పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ఇదే నినాదంతో ముందుకు వెళ్తోంది ఏపీలో కూటమి సర్కార్. ఎన్నో ఏళు ్లగా పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి.. పల్లెల్లో అసలైన పండుగ వాతావరణం తీసుతొచ్చే ప్రయత్నం చేస్తోంది. గ్రామాల అభివృద్ధికి కీలక అడుగు వేసింది చంద్రబాబు ప్రభుత్వం.**




అభివృద్ధి పనులు చేపట్టి.. పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనలో కూటమి సర్కార్ తొలి అడుగు వేసింది. పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. 'పల్లెపండుగ' వారోత్సవాల్లో భాగంగా 4వేల 500 కోట్లతో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టింది. 30 వేల అభివృద్ధి పనులను చేస్తోంది. కృష్ణా జిల్లా కంకిపాడు వేదికగా పనులకు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. ఇందులో భాగంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, మరో 500 కిలోమీటర్ల తారు రోడ్లు, 25 వేల గోకులాలు, 10 వేల వాన నీటి సంరక్షణ కందకాలతో పాటు గ్రామాల్లో అవసరమైన అనేక పనులను ప్రభుత్వం చేస్తోంది.

**ఆగస్ట్ 23న గ్రామసభల్లో తీర్మానాలు...** ఈ ఏడాది ఆగస్టు 23న 13వేల 326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించింది ప్రభుత్వం. ఆ సభల్లో తీర్మానించిన పనులను ప్రభుత్వం చేపట్టింది. ఈ నెల 20 వరకు కొనసాగే వారోత్సవాల్లో ఈ 30 వేల పనులకు శంకుస్థాపనలు చేయించి, సంక్రాంతిలోగా పనులు పూర్తి చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. గత పాలనలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎవరో కూడా తెలీదు. గ్రామ సభలు పెట్టిన సందర్భమే లేదు. నిర్ణయాలు ఎలా తీసుకున్నారో.. డబ్బులు ఎలా ఖర్చయ్యాయో కూడా ఎవరికీ తెలీదన్న డిప్యూటీ సీఎం పవన్.. ఇప్పుడు ప్రజలే తమకు ఏం కావాలో తీర్మానించుకుంటున్నారన్నారు.

**చంద్రబాబే స్ఫూర్తి అంటున్న పవన్...** ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను ప్రభుత్వం నిర్వహించింది. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఆయా పంచాయతీల్లో తీర్మానాలు చేసిన పనులకు ప్రభుత్వం నుంచి పరిపాలన, సాంకేతిక ఆమోదం లభించింది. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలు అమలుచేయడం అంత తేలిక కాదు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పోవాలి. ఈ విషయంలో చంద్రబాబే తనకు స్ఫూర్తి అని అంటున్నారు డిప్యూటీ సీఎం పవన్. పంచాయతీల్లో చేపట్టే పనులు.. డిస్‌ప్లే బోర్డుల్లో పెట్టాలనీ.. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో ఉంచాలనీ అధికారులను పవన్ ఆదేశించారు. సంక్రాంతి నాటికి ఈ పనులు పూర్తి చేసి పల్లెలకు అసలైన పండుగ తీసుకురావాలనేది ప్రభుత్వ సంకల్పం.

### క్యాట్‌ను ఆశ్రయించిన

# ఐఏఎస్ అధికారులు..

### డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని వేర్వేరు పిటిషన్లు

**తమను తెలంగాణలోనే కొనసాగించాలని క్యాట్‌ను ఆశ్రయించారు ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లు వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి . అలాగే తనను ఏపీలోనే కొనసాగించాలని క్యాట్‌లో పిటిషన్ వేశారు తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ సృజన.ఆ నలుగురి పిటిషన్లపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ మంగళవారం విచారణ జరపనుంది.**

తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఏపీకి వెళ్లాలని.. అలాగే ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ క్యాడర్ అధికారులు తెలంగాణకు వెళ్లాలని ఇటీవల



ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ.. ఈ నెల 16లోపు రిపోర్టు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి కూడా.. అయితే, డీవోపీటీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూలన్- క్యాట్‌ను ఆశ్రయించారు నలుగురు ఐఏఎస్‌లు వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి సృజన.. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని నలుగురు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఏపీ క్యాడర్‌కు కేటాయించినప్పటికీ.. వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. తాము తెలంగాణలో కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇక తెలంగాణ క్యాడర్‌క చెందిన సృజన తనను ఏపీలోనే కొనసాగించాలే ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నలుగురి పిటిషన్లపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ మంగళవారం విచారణ జరపనుంది. ఏపీకి క్యాడర్‌లో ఉండి తెలంగాణలో విధులు నిర్వహిస్తోన్న ఐఏఎస్‌లు వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, ప్రశాంతి.. తెలంగాణ సీఎస్ శాంతకుమరితో భేటీ అయ్యారు. ఆ తరువాత నలుగురు ఐఏఎస్‌లో క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్‌లు సృజన, శివశంకర్, హరికిరణ్‌లు ఏపీలో పనిచేస్తున్నారు. తనను ఏపీలో కొనసాగించాలని క్యాట్‌ను ఆశ్రయించారు సృజన. ఇక ఐపీఎస్‌ల విషయానికి వస్తే ఏపీ క్యాడర్‌కు చెందిన అంజనీకుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన వాళ్లు ఆ రాష్ట్రానికి వెళ్లాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ విభాగం.. డీవోపీటీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయడం..16న రిపోర్ట్ చేయాల్సి వుండగా ఐఏఎస్‌లు క్యాట్‌ను ఆశ్రయించడం చర్చగా మారింది. గతంలో ఏపీ క్యాడర్‌కు చెందిన సోమేష్ కుమార్ తెలంగాణ సీఎస్‌గా పనిచేశారు. ఏపీలో రిపోర్ట్ చేయాల్సిందిగా డీవోపీటీ ఆదేశించడంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ ఆదేశాలతో ఏపీలో రిపోర్ట్ చేసిన సోమేష్ కుమార్ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, అమ్రపాలి, సృజన ఈ నలుగురు పిటిషన్లపై క్యాట్ ఎలాంటి డైరెక్షన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# నెల రోజుల వ్యవధిలో నాలుగు ప్రమాదాలు

**పెడన అక్టోబర్ 14 సూర్య న్యూస్:** 216జాతీయ రహదారి పక్కన మడక వద్ద నందమూరి సహాయ సహకార బ్యాంకు ఏర్పాటుచేసి న పెట్రోల్ బంకు ప్రమాదాలకు





నిలయంగా మారింది. సోమవారం పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు 108 లో బందర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో సిమెంట్ రోడ్డుపై పడిపోవడంతో ఒకరికి తలకు బలమైన గాయాలు తగిలాయి. గాయాల పాలైన వారిలో ఒకరు బందరు బలరాంపేటకు చెందినవారు కాగా, మరొకరిది తెలియాల్సి ఉంది.నెల రోజుల వ్యవధిలోనే నాలుగు ప్రమాదాలు జరిగాయి అంటే బంకు నిర్వహిస్తున్న వారు రోడ్డుపై వెళ్లే వారికి ఎటువంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడమే. పెట్రోల్ బంకు సమీపంలో మలుపు ఉండటం, హైవే కావడంతో వాహనదారులు స్పీడ్ గా రావడం పెట్రోల్ బంకు నుంచి కూడామెయిన్ రోడ్ పైకి స్పీడ్ గారావడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటుంది. పెట్రోల్ బంకు ప్రాంతంలో ప్రమాదం సూచించే బోర్డు లేకపోవడం, సిగ్నల్స్ కూడా ఏర్పాటు చేయకపోవడం ,మెయిన్ రోడ్డుపై హైవే అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్ కూడా వేయకపోవడం బంకు నిర్వహణ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇది చాలా బాధాకరం. పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే విషయంలో తీసుకున్న శ్రద్ధ వాహనదారులు ప్రయాణించేందుకు జాగ్రత్త లు తీసుకోకపోవడం బంకు యాజమాన్య నిర్లక్ష్యానికి కారణ భూతం. నెల వ్యవధిలోనే నాలుగు ప్రమాదాలు జరిగాయంటే బంకు యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకుపోవడం వల్లనేనని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు వారు స్పందించి మడక దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ ఎదురుగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పూర్తి వివరాలు పోలీసులు తెలపాల్సి ఉంది.

# మందపల్లి లంక భూములు పై సెక్షన్ 22/A ను తొలగించండి

**కొత్తపేట ఆర్డీవోకు రైతులు వినతి**

**కొత్తపేట అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపేట మందపల్లి కేదార్లంక లంక భూములు పై ఉన్న 22/A సెక్షన్ తొలగించాలని కోరుతూ కంఠంశెట్టి శ్రీను




ఆధ్వర్యంలో గుబ్బల మూర్తి లంక భూమల రైతులు కొత్తపేట ఆర్డీవో కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు .సెక్షన్ 22 / A వలన లంక భూమి రైతులకు ఇబ్బంది కరంగా ఉందని రైతులకు ఎంతో నష్టం కలిగిస్తుందని ఆర్డీవో కు తెలియజేశారు.ఎన్నో సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న జిరాయితీ భూములకు రిజిస్ట్రేషన్ లావాదేవిలు జరగడం లేదని అన్నారు .గత రెండు సంవత్సరముల వరకు ఎటువంటి ఇబ్బంది లేదని సెక్షన్ 22 /A చేర్చినప్పటినుండి బ్యాంకు లలో రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు అందటం లేదు. రైతులకు ఎటువంటి లబ్ధి చేకూరడం లేదు.ఈ భూములన్నీ చిన్న కారు రైతులు చెందినవే కావడంతో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్డీవో పి.శ్రీకర్ వద్ద రైతులు వాపోయారు.కనుక తక్షణమే సెక్షన్ 22/A తొలగించి రైతులను ఆదుకోవాల్సిందిగా కంఠంశెట్టి శ్రీనివాస్ గుబ్బల మూర్తి ఆర్డీవో పి.శ్రీకర్ ను కోరారు.ఈ మేరకు మందపల్లి, కొత్తపేట, కేదార్లంక మూడు గ్రామాలకు చెందిన రైతులు వినతిపత్రం అందించారు.

# గ్రామాల అభివృద్ధికి... కూటమి ప్రభుత్వం పెద్దపీట

**: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**


**జగ్గయ్యపేట అక్టోబర్14 సూర్యన్యూస్** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేయనున్నదని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు.పల్లె



పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం జగ్గయ్యపేట మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్స్ కమ్ డ్రైన్స్, గౌరవరం గ్రామంలో 50 లక్షలు తో సిసి రోడ్లు, డ్రెయిన్స్ ను ఉపాధి హామీ నిధులు 5 కోట్లతో గ్రామపంచాయతీ లలో నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే తాతయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, నందిగామ మండలాలలో గ్రామాలలో 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి నిధులు మంజూరైనట్లు వివరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలలో కూడా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేపడతామన్నారు.ఆగస్టు నెల 23వ తారీకు గ్రామాలలో జరిగిన గ్రామసభలలో తీసుకున్న తీర్మానాలకు అనుకూలంగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకోవడానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 26వరకు జరిగే పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణగా పల్లెల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,షేర్ మహమ్మద్ పేట,గౌరవరం గ్రామాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం

**కొవ్వూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో 100 మందికి అన్నదాన కార్యక్రమం.కొవ్వూరు వాత్సల్య వృద్ధాశ్రమానికి, గోష్పాద క్షేత్రం దగ్గర



ఉన్న పేదవారికి, రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఉన్న లేపర్స్ కాలనీలో ఉన్న కుష్టి రోగులకు, మరియు రూతు వృద్ధుల ఆశ్రమానికి బిర్యానీ, చికెన్ భోజనాలు ఇవ్వడం జరిగింది. స్పాన్సర్ చేసిన వారు డాక్టర్ మూర్తి మంగన్న సర్జికల్ మెటర్నటీ అండ్ నర్సింగ్ హోమ్, తాళ్లపూడి వారు.ఈ కార్యక్రమంలో కొయ్య పాప, కొయ్య గీత, తొర్లపాటి రాజు,ప్రత్తిపాటి అబెడ్నెగో, అనపర్తి రాజు, తొర్లపాటి రాజీవ్, సాధనాల కిషోర్, ప్రభాస్ పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న బుజ్జి పుట్టినరోజు వేడుకలు

**బిక్కవోలు అక్టోబర్14 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక



గ్రామ ఉపసర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి చిన్న బుజ్జిపట్టిన రోజు వేడుకలు గ్రామస్తులు అభిమానులమధ్య ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న బుజ్జి లాంటి నాయకుడు మన గ్రామంలో ఉండటం మన గ్రామం చేసుకున్న అదృష్టం అంటూ ప్రశంసలు కురిపించారు దీనికి సంబంధించి బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం వి వి ఎస్ ఎన్



రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ చిన్న బుజ్జి కుటుంబం సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం ఆ కుటుంబానికే చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని చిన్న బుజ్జి పుట్టినరోజు అంటే మా ఇంటిలో పండగల చేస్తామని ఆయన అనడం విశేషం ఏది ఏమైనా



చిన్న బుజ్జి లాంటి నాయకుడు ఈ గ్రామంలో ఉండడం అదృష్టంగా భావించాలని ఆయన ప్రశంసలకు కురిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్డీఏ నాయకులు మండల ఎన్డీఏ నాయకులు మరియు బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభిమానులు సామాన్య ప్రజలు పాల్గొన్నారు.

# గురువు కుటుంబని ఆదుకున్న శిష్యులు

**లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**



**గోనెగండ్ల అక్టోబర్ 14సూర్య న్యూస్** మండల పరిధిలోని అలవాల గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన గురువు టీచర్ కుమ్మరి బడే సాహెబ్ కుటుంబాన్ని శిష్యులు ఆదుకున్నారు . టీచర్ బడే సాహెబ్ దగ్గర చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి టీచర్ బడే సాహెబ్ భార్య లక్ష్మీ , కి కుటుంబ సభ్యులకు సరస్వతీ, పార్వతి, రాముడు లక్ష్మికి లక్ష రూపాయలు అందజేశారు.గురువు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భాష,కురువ శ్రీనివాసులు,బాణాల ఖాసింవలి,ప్రతాప్ ఎస్పీ బాషా, నూర్ అహ్మద్, మహబూబ్ బాషా, లక్ష్మన్న, కుమ్మరి వెంకటేష్, గిడ్డయ్య, ఈరన్న కోటేష్ చిన్న బడేశ,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# నందిపాడు వద్ద త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

**ప్రమాదకరం గా నందిపాడు వద్ద రోడ్డు మలుపులు**

**రోడ్డు మార్జిన్ లో కరెంట్ స్థంబాలు గుంతలు టెలిపోన్ గుంతలు తీసి పూడ్చకుండా వదిలేసిన వైనం**

**రోడ్డు కనపడకుండా రోడ్డు మార్జిన్ లోకి చెట్లు**

**పట్టించుకోని అర్ అండ్ బి అధికారులు**



**దుత్తలూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలోని నందిపాడు సెంటర్ నుండి ఉదయగిరి వెళ్ళు రోడ్డు మార్గంలో ప్రమాద కర మలుపులు ఉన్నాయి. నందిపాడు వద్ద గల కట్ట పై కరెంట్ స్థంబాల గుంతలు, టెలిఫోన్ వైరు నిమిత్తం గుంతలు తీసి అలాగే వదిలేశారు.సోమవారం ఉదయం ఎదురెదురుగా వాహనాలు రావడంతో ఒక ప్రక్క టెలిఫోన్ గుంత ఉండటంతో ఉదయగిరి నుంచి వస్తున్న బస్సు కట్ట పై నుండి క్రిందికి జారి త్రుటిలో ప్రమాదం నుండి బయట పడింది.టెలిఫోన్ గుంతలు తీసి నెలలు కావస్తున్న అర్ అండ్ బి అధికారులు కు మాత్రం కనపడటం లేదు.రోడ్డు పైకి చెట్లు వచ్చి రోడ్డు మార్జిన్ కనపడకుండా ఉన్నా ,అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు మార్జిన్ ప్రమాదకరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్ద ప్రమాదం జరగక ముందే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గల్లంతైన యువకుడి మృతదేహం వెలికితీత



**మహానంది అక్టోబర్ 14 సూర్య న్యూస్** మహానంది సమీపంలోని తెలుగంగ కాలువలో యువకుడి మృతదేహం లభమైన విషయం తెలిసిందే సోమవారం ఉదయం గాజుల పల్లె రైల్వే స్టేషన్ సమీపంలో కొట్టుకుపోతుండగా పోలీసులు బసవపురం వద్ద స్వాధీనం చేసుకున్నారు శనివారం రాత్రి గల్లంతైన కడప జిల్లా బద్వేలుకు చెందిన గౌతముగా గుర్తించారు ఎస్సై రామ్మోహన్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

**: ఎమ్మెల్యే నల్లమిల్లి**

**గ్రామ గ్రామాన పల్లె పండుగ వారోత్సవాలు**






**బిక్కవోలు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కొంకుదురు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్డు లకు శంకుస్థాపన గావించారు. ముందుగా పందలపాక గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి మరియు నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పందలపాక నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కొంకూదురు గ్రామం చేరుకుని ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో గ్రామ గ్రామం అభివృద్ధి చెందాలని ధ్యేయంతో ముందుగా సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని గత ప్రభుత్వ కాలంలో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలను అభివృద్ధి సంక్షేమ దిశగా పూర్తిస్థాయిలో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించి గ్రామ గ్రామానికి కావలసిన సిమెంట్ రోడ్లు తదితర అవసరాలను తీర్చే దిశగా ముందుకు వెళుతుందన్నారు అందులో భాగంగా అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు గాను బిక్కవోలు మండలం సంబంధించి 3.49 కొట్లు సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు కొంకుదురులో రూ.15,79,000/- సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, కొంకుదురు,పందలపాక గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు గుర్తించి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**: కూటమి నాయకులు**



**పామిడి అక్టోబర్ 14 సూర్య న్యూస్** మండలంలో చాలామంది రైతులు ఆధార్ సెంటర్ లేక విద్యార్థులు క్యాస్ట్ ఇన్కమ్ కోసం ఆధార్ సెంటర్లు లేకున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన బిజెపి పార్టీ నాయకులు సోమవారం పామిడి మండల వినతిపత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలువేరే గ్రామాలకు వెళ్లి అడ్రస్ మార్పు చేసుకోవాలంటే అక్కడ వారు మా సెంటర్లోని మా మండలంలోని ప్రజలు ఉన్నారు మీరు మా దగ్గరకు రాకూడదు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్నారు మొబైల్ లింకు ఆధార్ కార్డు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు తున్నారు దీన్ని గమనించి ఇప్పటికైనా పామిడి పట్టణంలో రెండు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, నల్లబోతుల వీర ప్రతాప్, సురేష్ రాజు, కుమార్, నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**దేవరపల్లి అక్టోబర్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రులు మహెూత్సవాల్లో తొమ్మిది రోజులు ఆలయం వద్ద విద్యార్థులకు మానవత సభ్యురాలు నల్లమాటి లలిత బృందం బాల బాలికలకు యోగ ఆసనాలు నేర్పించడం మరియు రామాయణం,మహాభారతం పై క్విజ్ కాంపిటీషన్, డ్రాయింగ్, ఆటల పోటీలు, మరియు కూచిపూడి నృత్య ప్రదర్శన, లఘు నాటికలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, మొక్కలు మానవత సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు మరియు నల్లమాటి లలిత అందించినారు. విజేతలకు ఆలయం కమిటీ సభ్యులు, పెద్దలు బహుమతులు ప్రధానం చేసినారు, ఈ సందర్భంగా ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు మరియు రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆలయాల్లో యోగ, రామాయణం, మహాభారతం, కూచిపూడి నృత్యం



చిన్నారులకు నేర్పటం వల్ల సనాతన ధర్మం మరియు హిందూ సంప్రదాయాలు మరియు సంస్కృతి బాలబాలికలకు బాల్యం నుండి నెలకొంటాయని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈడుపుగంటి శివరాం ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, కూచిపూడి సతీష్, కొయ్యలమూడి సురేంద్ర, మొక్కపాటి శ్రీనివాసరావు, గన్నమని సత్యప్రసాద్ రమాదేవి దంపతులు, నల్లమాటి జానకి రామయ్య దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు, ఈడుపుగంటి సూర్య ప్రకాష్ దంపతులు, ఆలయ అర్చకులు వై. సుజనా శర్మ, రామకృష్ణ శర్మ మరియు పెద్దలు, భక్తులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారం మరియు అన్నప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందించినారు.

సూర్య

మంగళవారం 15 అక్టోబర్, 2024

# విద్యార్థికి ఆర్థిక సాయం



**జగ్గయ్యపేట అక్టోబర్ 14 సూర్యన్యూస్** మిట్టగూడెం చెందిన జనసేన పార్టీ కార్యకర్త గుంజ దుర్గారావు కుమారుడు గుంజ రవి గణేష్ స్కూల్ ఫీజు నిమిత్తం శ్రీకృష్ణ దేవరాయ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి ముత్యాల శేషు సోమవారం 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.జనసేన పార్టీ నాయకులు సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన కార్యక్రమంలో ముత్యాల శేషు అందజేసిన చెక్కును ఉదయభాను చేతుల మీదగా దుర్గా రావు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చెక్కును అందించిన సామినేని ఉదయభానుకు,ముత్యాల శేషు కు గుంజ దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆదోని సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# హొళగుంద తహసిల్దార్ కే. సతీష్





**కర్నూలు బ్యూరో అక్టోబర్ 14సూర్య న్యూస్:** హొళగుంద నూతన తహసిల్దారుగా కే.సతీష్ కుమార్ కు ఆదేశాలు రావడంతో ఆయన సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించటం జరిగింది. అనంతరం రెవెన్యూ సమస్యల పట్ల చర్చించారు. హొళగుంద మండలంలో ప్రజలకు రైతులకు రెవిన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆయనకు ఆదేశించారు.

**హొళగుంద తహశీల్దార్ ను కలిసిన కూటమి నాయకులు..** హొళగుంద నూతన తహసిల్దార్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన కే సతీష్ కుమార్ ను ఉమ్మడి కూటమి నాయకులు తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తాసిల్దారు సతీష్ ను సాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో గతంలో ఇక్కడే పని చేసి తిరిగి మళ్లీ తాసిల్దారుగా మరొకసారి బాధ్యతలు చేపట్టడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కూటమి నాయకులు తాసిల్దారును కలిసి అభినందించారు. అంతేకాకుండా నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు రైతులకు ఎలాంటి లాభా పేక్ష లేకుండా సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటానని తహసిల్దారు సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జంబాపుర బసవన గౌడ్, మాజీ తెదేపా కన్వీనర్ వీరన్న గౌడ,ముద్దటమాగి గొల్ల తిమ్మారెడ్డి, బేల్దారు హుస్సేన్ పీరా, జనసేన మండల కన్వీనర్ అశోక్, నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

# జన్మదిన వేడుకలు




**అరకులోయ అక్టోబర్ 14 సూర్య న్యూస్** అరకు నియోజకవర్గం మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు అరకులోయలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకొన్నారు.అనంతరం అరకు ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, ఫ్రూటీలు, పంపిణీ చేయడం కూడా జరిగింది.ఈ సందర్భంలో మాజీ సూపర్ జెడ్పిటిసి కూన రమేష్ ,మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాట్లాడుతూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రజల మన్ననలు పొందిన నాయకుడని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మాపురం పంచాయతీ సూపర్ ఎంపీటీసీ కిల్లో సాయిరాం, తెలుగు యువత అసెంబ్లీ కార్యదర్శి దన్నాయికి రమేష్, అరకు నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు ఎల్బీ కళావతి, అరకు వేలి మండల మహిళా అధ్యక్షురాలు వంతల ద్రౌపతి, వార్డు సభ్యుడు కామరాజు, నాయకులు, చట్టుఅప్పలరాజు, వి.డేవిడ్,కె. రాజు, కె.రాధికా,సునీల్,శెట్టి దీన్నారణి ,కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు

# సిద్ధంగా ఉన్నాం - మంత్రి నారాయణ

**నెల్లూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** జిల్లాలో మూడురోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం



సిద్ధంగా ఉందని మంత్రి నారాయణ తెలిపారు. అల్ప పీడనం తుపానుగా మారితే ఈ నెల 17న తీరం దాటొచ్చని వాతావరణ శాఖ తెలిపిం దన్నారు. సీఎం చంద్రబాబు కీలక సలహాలు, సూచనలు ఇచ్చారని.. భారీ వర్షసూచన నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేశామన్నారు.. కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించి..అనంతరం మీడియాతో మాట్లాడారు.మున్సిపల్ కమిషనర్లు అందరికీ వెంటనే సిల్టు తీయాలని, బాటిల్ నెక్స్ క్లీన్ చేయమని ఆదేశాలిచ్చామన్నారు.. ఏ ఒక్కరి ప్రాణనష్టం జరగకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారని.. లో లైన్ లో నివాసం ఉండేవారిని వెంటనే పునరావస కేంద్రాలకి తరలించే ఏర్పాటు చేశాంమని వెల్లడించారు.. వాటర్ ట్యాంకులు, జనరేటర్లు, ఎక్సకవేటర్లు, ట్రాక్టర్లని ముందుగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆహారం, తాగునీరు వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.కమాండ్ కంట్రోల్ రూమ్స్ కి విజయవాడ నుంచి ఆదేశాలిస్తున్నామని తెలిపారు.కలెక్టర్లు, అధికారులు లోతట్టు ప్రాంతాల్లో వారిని ఖాళీచేయమని సూచిస్తే, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు కంటే ముందే కులగణన చేపట్టాలి

**కొత్తపేట అక్టోబర్ 14 సూర్య న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికారిత డైరెక్టర్, కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ మాట్లాడుతూ చేతి వృత్తులనే నమ్ముకుని నేటి సమాజంలో ఎన్నో రకాల అవమానాలను అక్రమ కేసులను తట్టుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్న వెనుకబడిన తరగతులు, మరియు షెడ్యూల్ కులాల పరిస్థితి గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మరింత దిగజారింది.దేశంలో సగానికి పైగా, వందకు పైగా బీసీ ఉపకులాలు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం.గత ప్రభుత్వంలో విభజించు పాలించు అనే విధంగా 56 బీసీ కార్పొరేషన్లుగా విభజించి ఏ కార్పోరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించకుండా బీసీ కులాలకు తీవ్ర అన్యాయం చేసింది. అంతే కాకుండా షెడ్యూల్ కులాలకు 20 పథకాలకు పైగా వారికి అందకుండా తీవ్ర అన్యాయం చేసిందని అని అన్నారు.గతంలో స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను రద్దు చేసి 24 శాతానికి కుదించడం వల్ల 16800 మంది బీసీలకు అధికార పీఠాన్ని దూరం చేసింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ విధంగా అయితే బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఉన్నాయో అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో న్యాయం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కుల గణన పేరుతో వాలంటీర్లు ద్వారా ఓటిపిలు సేకరించింది తప్ప కులాల లెక్కలు మాత్రం తేల్చలేదని ఆయన అన్నారు. సమాజంలో స్వేచ్ఛా, సమానత్వం, ఐకమత్యంతో కూడిన సమసమాజా స్థాపనకై కలలు కన్న ఫూలే,అంబేద్కర్ ఆశయాలు



నేరవేర్చాలంటే జనాభాలో మెజారిటీ ఉన్న బీసీ కులాలకు, షెడ్యూల్ కులాలకు ఆర్థికాభివృద్ధి జరగాలి, ప్రభుత్వంపరంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పూర్తి న్యాయం జరగాలంటే కుల గణన తప్పని సరి అని ఆయన అన్నారు.కుల గణన వల్ల కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలుకు సులభతరంగా ఉంటుందని,రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా15 నెలలు వరకు సమయం ఉందని దాని కంటే ముందే కులగణన చేపట్టి వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్ కులాలకు అభివృద్ధికి కృషి చెయ్యాలని బొక్కా ప్రసాద్ కోరారు.

# పల్లెకు పండగొచ్చింది

**మహానంది అక్టోబర్ 14 సూర్య న్యూస్** వైకాపా ప్రభుత్వం హయాములో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడానికి



కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మహానంది మండలం గాజులపల్లి, తిమ్మాపురం తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ కార్యక్రమం చేశారు. 14 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పల్లె పండగ పేరుతో ప్రభుత్వం నియోజకవర్గాల్లో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను ఈ నిర్మాణాలకు వినియోగిస్తున్నాం అన్నారు. దీనికి అదనంగా 15వ ఆర్థిక సంఘం గిరిజన గ్రామాల్లో గిరిజన ఉప ప్రణాళిక నిధులు కూడా వినియోగిస్తున్నామన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో మురుగు కాలువల నిర్మాణాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, మండల పరిషత్ అధ్యక్షురాలు యశస్విని రెడ్డి, మండల అభివృద్ధి అధికారి తెలుగుదేశం నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్, బసిరెడ్డి గారి నాగభూపాల్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ పాణ్యం ప్రసాద్,జనసేన మండల అధ్యక్షులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, మాజీ మండల అధ్యక్షురాలు చింతం నాగమణి, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్,ఫ్లెక్సీ ఫ్రీ సిటీగా జగ్గయ్యపేట


**: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట అక్టోబర్ 14 సూర్యన్యూస్** పట్టణాన్ని పోస్టర్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)మున్సిపల్ వారి ఆధ్వర్యంలో సోమవారం



శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో ఫ్లెక్సీలు, పోస్టర్లు ఎక్కువ అవ్వడం వల్ల పట్టణ ప్రజలు ప్రయాణాల్లో ఇబ్బంది పడుతున్నారని, వాహనదారులకు దారి కూడా కనపడని విదంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని,అది మాత్రమే కాకుండా పట్టణమంతా ఎక్కడపడితే అక్కడ పోస్టల్స్ ఉండటంతో పట్టణ రోడ్లపై ప్రయాణం కష్టమవు తుందని,జగ్గయ్యపేట పట్టణాన్ని ఫ్లెక్సీ రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని, పట్టణంలో ఏ రకమైన పోస్టర్,ఫ్లెక్సీ ఉన్న తీసివేయడం జరుగుతుందని,వారం రోజుల క్రితమే తొలగింపు చేపడతామని అనౌన్స్ చేయడం జరిగిందని అన్నారు.పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు అందరూ మునిసిపాలిటీ వారికి సహకరించాలని తద్వారా పట్టణ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.తమ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కట్టిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే స్వయంగా తొలగించారు.ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయదల్చుకుంటే ముందుగానే మున్సిపాలిటీ వారికి తెలియజేయాలని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రెండు మూడు రోజులు కంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని తెలిపారు. ఇకనుంచి అందరూ డిజిటల్ మీడియాను ప్రచార సాధనంగా వాడాలని, ఫ్లెక్సీలు,పోస్టర్లు తగ్గిస్తే ప్లాస్టిక్ కూడా తగ్గించినట్లు అవుతుందని,అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు నాయకులు, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## మానవత సేవా సంస్థ ద్వారా హాస్టల్ ఫీజు చెల్లించుట




**తాళ్ళపూడి అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** తాళ్ళపూడి మండలములోని తాళ్ళపూడి గ్రామానికి చెందిన జిల్లా మానవత కన్వీనర్ చంద్రయ్య మాష్టారు ద్వారా వచ్చిన సమాచారం మేరకు చాగల్లు గ్రామానికి చెందిన కొటారు శేషమణి మనుమరాలు కుమారి సూరిశెట్టి రిష్మ సాయి మాష్టర్ మైన్డ్స్ విధ్యాసంస్థ గుంటూరు, విద్యార్థినికి రూ14000/- లు మానవతావాదుల సహాయంతో హాస్టల్ ఫీజు చెల్లించడమైనది.ఈ కార్యక్రమంలో చాగల్లు మానవతా డైరెక్టర్ఆళ్ళ జానకి రామారావు , చైర్మన్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ , డైరెక్టర్ ఆళ్ళ వీర వెంకట సత్యనారాయణ (పెదబాబు), గ్రామ కన్వీనర్ జుట్టా కృష్ణమూర్తి,మన చాగల్లు మండలం అడ్మిన్ ఉప్పలపాటి వాసు, ఇ.సి విధ్య కోడి నాగేశ్వరరావు పాల్గొన్నారు, ఈసందర్భంగా ఛైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .

### ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి

# పల్లె పండుగ



**పామిడి అక్టోబర్ 14 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకొని పల్లె గ్రామాలు బాగుపడాలంటే పల్లె పండగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు తెలిపిన వెంటనే స్పందించి ప్రతి ఒక్క గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకునే విధంగా అధికారులు చూడాలని ఉద్దేశంతోనే సోమవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు నీలూరు గ్రామపంచాయతీ లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తెలుసుకొని రోడ్లు వివిధ సమస్యల కోసమే అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఎవరూ చేయలేని విధంగా 43 వేల కోట్లు ఇది నిధులు తెప్పించడం రికార్డ్ స్థాయిలో పనిచేశాడు గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను కేంద్రంలో కేసులు తప్పించుకోవడానికి తిరిగి కాలయాపన చేశాడు ఇప్పుడు పాలు అభివృద్ధి చూస్తారని అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు అలసి కట్టగా పనిచేసే విధంగా పల్లె గ్రామం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోశ్న,మురళీధర్,పి ఆర్ ఏ ఈ హేమ్లా నాయక్,, తిరుపాల్ నాయక్,పంచాయతీ సెక్రెటరీ శామీర్,మండల కన్వీనర్ ముసలి రెడ్డి,ఆర్ఆర్ రమేష్ రాజేష్ నాయక్, తిరుపాల్,గోపాల్ రెడ్డి,సుధాకర్,దేవేందర్,రెడ్డి,ఓబులేష్, నారాయణి,రాఘవ,హరీష్, ఓంకార్ రెడ్డి,డేవిడ్,వెంకటేష్, రంజిత్,శ్రీరాములు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాఖ్య పాలన పారదర్శకంగా ఉండాలి : కర్లపాటి




**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్** నాయకత్వ పటిమతోనే ప్రగతి సాధ్యమవుతుందని స్టేట్ రిసోర్స్ పర్సన్ జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన జగ్గయ్యపేట పట్టణ సమాఖ్య కార్యవర్గ సభ్యులు కర్లపాటిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ సమాఖ్య పాలనలో పారదర్శకత జవాబుదారితనం ఉండాలని ప్రభుత్వ లక్ష్యాలు పట్ల అవగాహన పెంపొందించుకొని పట్టణ మహిళల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నూతన పాలకవర్గానికి ఆయన సూచించారు. పదవి కాలం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. మహిళా సంఘాల అభివృద్ధికి అవసరమైన నిర్మాణాత్మక సహకారం తమ సంస్థ అందిస్తుందని హామీ ఇచ్చారు మహిళల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నజీమున్ కార్యదర్శి గోనెల పద్మ, కోశాధికారి పద్మ, టిఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్ లావణ్య, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రిప్ ప్రక్రియ

### జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872మంది టెండర్లు

### 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మంది ఎంపిక

**నెల్లూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న టెండరు దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. రెండు టేబుళ్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫి



చిత్రీకరించినట్లు చెప్పారు. ఒక టేబుల్ వద్ద తాను, మరొక టేబుల్ వద్ద జాయింట్ కలెక్టర్ పూర్తిగా ప్రక్రియను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872మంది టెండర్లు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆడబిడ్డను రక్షించాలంటే...
# లింగ నిర్ధారణ జరగకుండా చెయ్యాలి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** పి పి యూనిట్, జిల్లా ఆసుపత్రి,సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరి కమిటి మీటింగ్ జరిగినది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, ఉప జిల్లా



వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ మాట్లాతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంను పూర్తి స్థాయిలో అమలు చెయ్యాలని, ఆడబిడ్డను రక్షించాలంటే లింగ నిర్ధారణ జరగకుండా చెయ్యాలని అన్నారు.గర్భస్రావాలు జరగకుండా చూడాలని, ఎవరైనా స్కానింగ్ సెంటర్ వారు లింగనిర్ధారణ చెప్పినట్లు తెలిస్తే కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్టపరంగా వారిపై చర్యలు తీసుకొంటామని, నేడు ఆడపిల్ల పుటిందంటేనే ఒక బరువు ఆలోచనతో ఆడపిల్లల పట్ల అనాదరణ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. కుటుంబంలోని పెద్దల ఒత్తిడి కారణంగా ఆడశిశువు అని తెలియగానే గర్భస్రావానికి సిద్ధమౌతున్నారని అని అన్నారు.తల్లి దండ్రులందరు ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానంగా చూసుకొని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు , డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు శ్రీదేవి, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం మండలంలో రూ.5కోట్లతో
# అభివృద్ధి పనులు

**రుద్రవరం గ్రామంలో రహదారుల నిర్మాణానికి భూమిపూజ**

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలంలో 10098 మీటర్లు పొడవునా రహదారుల నిర్మాణ అభివృద్ధి





పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి ( ఎ న్ . ఆ ర్ . ఈ . జి . ఎ న్ ) రూ. 5కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు ఆయన సోమవారం రెడ్డిగూడెం మండలంలోని రుద్రవరం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రవరం గ్రామంలో 644 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ. 33.60 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ అన్నేరావుపేటలో 604 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ. 29.20 లక్షలు, కూనపరాజుపర్వలో 1160 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ. 57.00 లక్షలు, మద్దులపర్వలో 952 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ. 45.90 లక్షలు, ముచ్చినపల్లిలో 600 మీటర్ల పొడవునా నిర్మించనున్న 2 రహదారులకు రూ. 30.00 లక్షలు, నాగులూరులో 1105 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ. 48.00 లక్షలు, నరుకుళ్లపాడు 512 మీటర్ల పొడవునా నిర్మించనున్న 3 రహదారులకు రూ. 23.00 లక్షలు,పాత నాగులూరులో 280 మీటర్ల పొడవునా నిర్మించనున్న 1 రహదారికి రూ. 13.00 లక్షలు, రంగాపురంలో 1430 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ. 75.30 లక్షలు, రెడ్డిగూడెంలో 2371 మీటర్ల పొడవునా నిర్మించనున్న 11 రహదారులకు రూ. 122.55 లక్షలు, రుద్రవరంలో 644 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ. 33.60 లక్షలు, శ్రీరాంపురంలో 440 మీటర్ల పొడవునా నిర్మించనున్న రహదారులకు రూ. 22.45 లక్షలు మంజూరు చేశామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు ఏపీని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. మహాకూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడివానలో పల్లె పండగ

**సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**జలదంకి అక్టోబర్ 14 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అట్టహాసంగా



ప్రారంభించారు. ఉదయగిరి నియోజకవర్గం లోని జలదంకి మండలం, జలదంకి అలాగే జమ్మల పాలెం గ్రామంలో జడి వానను సైతం లెక్కచేయక స్థానిక మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. జలదంకి లో 20 లక్షలు జమ్మలపాలెం గ్రామంలోని మిక్సిడ్ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న సిసి రోడ్డు కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, సిసి రోడ్డు శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామంలోని ముఖ్యమైన సమస్యలను అర్జీల రూపంలో తెలుసుకోవడం జరిగిందని, వాటి పరిష్కారం కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీ నుండి అనగా ఈరోజు సోమవారం నుండి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక మండలం లో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, జడ్పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సర్పంచ్ బుర్రి శ్రీవేణి, జాజుల కోటేశ్వరరావు, నక్కా మాధవరావు, పి మాలకొండయ్య, సింగమనేని మనోజ్ కుమార్, కుట్టు బోయిన మాధవరావు, పొట్లూరు వెంగమ్మ, చలంచర్ల అనురాధ తదితరులు ఉన్నారు.

# మద్యం షాపుల కేటాయింపుకు లాటరీ ప్రక్రియ పూర్తి

**పారదర్శకంగా సజావుగా మద్యం షాపుల కేటాయింపు కొరకే లాటరీ ప్రక్రియ...జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ( కలెక్టరేట్), అక్టోబర్ 14 సూర్య న్యూస్**







జిల్లా లో మద్యం షాపులకు సంబంధించిన లాటరీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పర్యవేక్షణలో మద్యం షాపుల అనుమతుల కొరకు లాటరీ పద్ధతితో కేటాయించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పాల్గొని టోకెన్ తీసి షాపుల కేటాయింపును ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మద్యం షాపులకు సంబంధించిన లాటరీప్రక్రియను ప్రారంభించా మన్నారు. జిల్లాలోని 99 షాపుల కోసం 3046 దరఖాస్తులు వచ్చాయని వీటిని ఆయా స్టేషన్ల పరిధిలోని మద్యం షాపుల వారిగా వచ్చిన దరఖాస్తులను నూతన మద్యం పాలసీ ప్రకారం లాటరీ పద్ధతిలో మద్యం షాపుల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపికను నిర్వహించడం జరిగిందన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగాకుండా పద్ధతి ప్రకారం పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించి, ఆయా ఎక్సైజ్ స్టేషన్లపరిధిలోని కర్నూలు 31, కోడుమూరు 14, ఎమ్మిగనూరు 15, ఆదోని 12, కోసిగి 04,ఆలూరు 09, పత్తికొండ 14, మొత్తం 99 షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ఇంచార్జ్ డిఆర్ఓ చిరంజీవి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీదేవి, పర్యవేక్షణ అధికారి సుధీర్ బాబు, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రావులపాలెంలో ప్రజా సమస్యల తిష్ట

**పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ...ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే సత్యానందరావు**



**ఆత్రేయపురం అక్టోబర్14 సూర్య న్యూస్:** రావులపాలెంలో ప్రజా సమస్యలు తిష్ట వేశాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావుల పాలెం గ్రామం పంచాయితీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ప్రజల సమస్యలు పేరుకుపోయాయని ఆ కష్టాల నుండి తొలగించాలని ప్రజా దర్బార్ లో వినతులు ఇస్తున్న అర్జీ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన
# చర్యలు తప్పవు : ఎస్ఐ అర్జున్



**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలంలోని అక్రమంగా ఇసుక తరలించే అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతున్న ఎస్సై అర్జున్. సోమవారం ఉదయం తెల్లవారు జామున అనిగండ్లపాడు మరియు వెంకటాపురం గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను ఎస్సై అర్జున్ అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ నిబంధన మేరకు ఇసుక తరలించుకోవచ్చు అని నిబంధనలను అతిక్రమించి అక్రమ ఇసుక రవాణా చేస్తే వారికి చట్టపరమైన చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.

# అత్యవసరము అయితేనే బయటకు రండి

**పశువుల కాపరులు రైతులు అప్రమత్తంగా ఉండండి తహశీల్దార్ నాగరాజు**



**దుత్తలూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో పలు చోట్ల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అలాగే ఆర్డీవో ఆదేశాల మేరకు దుత్తలూరు మండల తహశీల్దార్ వై నాగరాజు మండలంలోని 17 పంచాయతీల ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మండలం లోని ప్రజలు ఎవ్వరూ కూడా ఎటువంటి పరిస్థితుల్లోనూ బయటికి రాకూడదని అన్నారు.అలాగే వర్షం పడుతున్న సమయంలో పశువుల కాపరులు, రైతులు పొలాల దగ్గర చెట్లు కింద ఉండటం వలన పిడుగులు పడే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు వారి వారి గృహాలలో సురక్షితంగా ఉండాలని కోరారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు
# సేవా కార్యక్రమాలు

**దేవరపల్లి అక్టోబర్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో చెరువు వద్ద కొలువై ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించినారు సుమారు 2000 మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించి నారు. మరియు నిరుపేద వృద్ధులకు చీరలు ఉచితంగా అందించి నారు.ఈ సందర్భంగా మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు తో పాటు సేవా





కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు అభినందించినారు.మరియు గురు భవాని బొల్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆలయం వద్ద ఈ సంవత్సరం 110 మంది భవాని దీక్ష తీసుకున్నారు అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొల్లం చిన్నారి, బొల్లం పండు, గడుసుకూటి వెంకన్న, కాసాని సత్యనారాయణ, బొల్లం నాగేశ్వరావు, మరియు గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన వాసీ విద్యార్థులకు నిత్యావసర
# సరుకుల పంపిణీ

**చర్ల అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** ఈ రోజుల్లో వర్ధంతి, జన్మదిన వేడుకలను సరిగ్గా అవసరమున్న వారినే వెతికి మరీ అందజేయడం, వారికి సరిపడా న్యాయం చేయడంలో



అందరూ శ్రద్ధ చూపుతున్నారనిపిస్తోంది. అందులో భాగంగానే ఆదివారం పసుపులేటి కొండలరావు (స్టోరు కొండలరావు) సతీమణి సూర్యకాంతం వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మిత్రవింద దంపతులు (లండన్) వన వాసీ కళ్యాణ పరిషత్ విద్యార్దులకు నెలకు సరిపడా కిరాణా, ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వనవాసీ కళ్యాణ పరిషత్ మహిళా సహ ప్రాంత ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణలు దాతలైన ఆ లండన్ వైద్యులకు వారి కుమారులకు భువన్ కృష్ణ, నిర్మల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యాయులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కోశాధికారి వేములపల్లి ప్రవీణ్, మహిళా ప్రముఖ్ బందా స్వరూప రాణి పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా గోర్ మళవో భారీ బహిరంగ సభ

**మహబూబాబాద్ అక్టోబర్ 14 సూర్య న్యూస్:** లక్షలాది మందితో నవంబర్ 24,25 న తెలంగాణ సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న. సందర్భంగా, మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరపత్రా ఆవిష్కరణ గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బొడా హరిలాల్ నాయక్, పిలుపు మేరకు బానోతు సురేష్ నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమ అధ్యక్షతన వహించి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేసి వారి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గోర్ బంజారాలు పుట్టుకతోనే నాయక్ లు అని గోర్ జాతి ఐక్యత చటుకోవాల్సిన అవసరం ఎంతో వుందని, గోర్ నాయకుల రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు. అన్ని రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు ఈ సభకు హాజరు అవుతున్నారు,కాబట్టి తెలంగాణలోని యావత్ గోర్ బంజారాలు ఈ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే మురళి నాయక్, అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నవంబర్ 24, 25, తారీఖున జరుగుతున్న, సేవలాల్ మహారాజ్ మహా బోగ్ గోర్ మలావ్ కి ప్రతి ఒక్క ఇంటి నుంచి కొంత బియ్యం శక్తి మేరకు కొంత డబ్బు పప్పు జరుగుతున్న, 20 రాష్ట్రాల గోర్ బంజారా లు మన తెలంగాణకి చుట్టం లాగా వస్తున్నారు. జాగ్రత్తగా ఏలాంటి ఇబ్బంది కలగకుండా చిత్తశుద్ధితో తిరిగి



పంపించాల్సిన, అవసరం తెలంగాణ గోర్ ప్రజల మీద ఉంది ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ముందుకు రావాలి, ఈ బహిరంగ సభను జయప్రదం, చేయాలని మా పూర్తి మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కావున ఈ మానుకోట జిల్లా నుండి అతి భారీగా గోర్ బంజారా ప్రజలు తరలి సంగారెడ్డి లో జరుగుతున్న, గోర్ సమ్మేళనం జయప్రదం చేసి గోర్ బంజారాల తాకత్ చూపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్. వార్డు కౌన్సిలర్లు భూక్య శీను నాయక్. హరి నాయక్. గుగులోతు రాంజీ నాయక్. బానోత్ బిక్కు నాయక్. భూక్య సోమ్లా నాయక్. గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్. గోర్ సేన నాయకులు బాణోత్ బాబురావు నాయక్. గూగులోత్ మోతిలాల్ నాయక్, లావుడియా సాగర్ నాయక్. బోడ వీరన్న నాయక్. లావుడియా హరిలాల్ నాయక్. నవీన్ నాయక్. రాజేష్ నాయక్. సాయి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 15 అక్టోబర్, 2024

## మెడ్ యునైటెడ్ సూపర్ స్పెషలిటి క్లినిక్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,**

**కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు, ఎండి రవి వర్మ**

**ఆత్రేయపురం అక్టోబర్14 సూర్యన్యూస్:** పేద మధ్య ప్రజలకు అతి తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించడంఅభినందనీయమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ,అమలాపురం కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం చైతన్య రాజు ఆధ్వర్యంలో సోమవారం ఆత్రేయపురం లో నూతనంగా ప్రారంభించిన మెడ్ యునైటెడ్ సూపర్ స్పెషలిటీ క్లినిక్ ప్రారంభోత్సవ, కార్యక్రమనికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారిని అభినందించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ రావులపాలెం లో ఇటువంటి సెంటర్ ఒకటి ఏర్పాటు చేయాలనీ కోరగా చైతన్యరాజు సానుకూలంగా స్పందించి ,హామీ ఇచ్చారన్నారు ,ఇటువంటి వైద్య సేవలు కల్పిస్తున్న చైతన్య రాజు వారి కుమారుల ను అభినందిస్తున్నామన్నారు. అలాగేకిమ్స్ ఎండి రవి వర్మ గారు పాల్గొని వైద్య విషయాలపై మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో పాటు గత,ఇరవై సంవత్సారాలు గా కిమ్స్ ఆధ్వర్యం లో వైద్య సేవలు విస్తృతంగా అందజేయడమే కాకుండా ,నేటి నుంచి రురల్ గ్రామీణాభివృద్ధి లో వైద్యం అందించడానికి మెడ్ యునైటెడ్ హాస్పిటల్ ఏర్పాటు చేసి గ్రామీణ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం ద్వారా ఇక్కడ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ క్లినిక్ ప్రపంచ స్థాయి అధునధన వైద్య సేవలు ఇక్కడ అందుబాటు అత్యవసర వైద్యం అందించడం అభినందించ దగ్గ విషయమన్నారు. అలాగే ఎమ్మెల్యే వెంట తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పాల్గొని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ,మెడ్ యునైటెడ్ మేనేజింగ్ డైరెక్ట్ కళ్యాణ్ ,చీఫ్ ఆఫీసర్ నాగేంద్ర విజయ్ ,మంతెన రవి రాజు ,ముదునూరి రామరాజు ,గాదిరాజు ప్రసాద్ రాజు ,పి ఎస్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.





## సచివాలయ ఏ ఎన్ ఎం ల సమస్యలను పరిష్కరించాలి

**యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ యూనియన్**

**పాడేరు అక్టోబర్ 14సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విలేజ్ హెల్త్ సెక్రటరీస్ యూనియన్ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ల కు సమస్యలతో కూడిన వినతి పత్రాలు సమర్పిస్తున్న సందర్భంగా ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టర్ గారిని జిల్లా సచివాలయ హెల్త్ సెక్రటరీలు సంగం కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీస్ లందరూ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పని చేస్తూ, మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జీతాలు తీసుకుంటు న్నామని దీని మూలంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నందున మమల్ని అందరిని మెడికల్ డిపార్ట్మెంట్ పరిధిలోకి మార్చాలని , ఫేషియల్ ఏగ్నెన్సీ సచివాలయంలోనే వెయ్యాలని నిబంధన తొలగిస్తూ ఏ గ్రామంలో విధులకు వెళ్తే ఆ గ్రామంలోని వేసేలాగా అవకాశం కల్పించాలని, సీనియారిటీ లిస్టును తయారుచేసి గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు పదోన్నతి కల్పించాలని, ప్రసూతి సెలవులను డెలివరీ కి ఒక నెల ముందునుండే అవకాశం కల్పించాలని, ఆర్ సి హెచ్ రాకింగ్ నగదును, యూనిఫామ్ అలవెన్స్ లను మంజూరు చేయాలని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధుల నిర్వహణ లేకుండా చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ ని కోరడం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుందర్ రావు సచివాలయ హెల్త్ సెక్రటరీ లు సుశీల , బేబీ రాణి, కుమారి భవాని , శెట్టి సుశీల, పూర్ణ, బుల్లమ్మ, పద్మ, సి హెచ్. మహేశ్వరి తో పాటు మిగతా సచివాలయం ఎ ఎన్ ఎం లు. విదిగా హాజరైయారు.





## పల్లె ప్రగతి కోసం కూటమి ప్రభుత్వ సాయంతో గ్రామాలలో సిసి రోడ్లకు భూమి పూజ

**హొళగుంద అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** నూతనంగా ఏర్పడిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం లో పల్లె ప్రగతి ముఖ్యంగా భావించి పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకై ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమంలో భాగంగా ఆలూరు నియోజక వర్గంలోని తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాలతో మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి సిబ్బంది నేపథ్యంతో పల్లెలకు సిసి రోడ్ లో వేయటం కోసం భూమి పూజను నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని నేరనికి తండా గ్రామంలో సిసి రోడ్డు మంజూరు అయిందని అందుకు భూమి పూజా కార్యక్రమంలో ఉపాధి సిబ్బందితోపాటు తెదేపా నాయకులు రాజేష్ నాయక్ డాక్యా నాయక్ శ్రీనివాస నాయక్ మరియు సర్పంచు ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున నాయక్ గ్రామ టిడిపి యువకులు సిసి రోడ్డుకు భూమి పూజను చేసి గ్రామం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బన్నీ ఉత్సవాలు నిర్వహించే దేవరగట్టు, కొత్తపేట నేరనికి గ్రామానికి సిసి రోడ్డు మంజూరు అయిందని భూమి పూజ గావించారు ఈ భూమి పూజ కార్యక్రమంలో తెదేపా మాజీ సర్పంచ్ తిమ్మయ్య నేరనికి మల్లికార్జున మాజీ ఎంపీటీసీ నర్సా నాయక్ డీలర్ రామలింగ గౌడ పురోహితులు రవి శాస్త్రి తదితరులు కలిసి భూమి పూజను చేసి కూటమి ప్రభుత్వంలో తమకు మంచి జరగాలని ఆ మాల మల్లేశ్వరుని ప్రార్థించారు.



# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దసరా ఉత్సవాల ముగింపు

**పోలీస్ స్టేషన్ ఆవరణలో చండి హెూమం మరియు పూర్ణాహుతి కార్యక్రమాలు**

**విజయవాడ అక్టోబర్ 14 సూర్య న్యూస్** విజయవాడ నగరం, ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నందు ప్రతిష్టాత్మకంగా జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ప్రతి సంవత్సరం సాంప్రదాయ పద్ధతులను పురస్కరించుకుని పూర్ణాహుతి మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ది.14.10.2024వ తేదీన విజయవాడ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను పది రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించి ఈ రోజు చండీ హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం దసరా ముగింపు కార్యక్రమానికి ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి, వేద పండితులు నిర్వహించిన హెూమమందు పూర్ణాహుతిని సమర్పించి, దసరా మహెూత్సవాలకు ముగింపు పలకడం జరిగింది. ఈ కార్యక్రమములో పోలీస్ కమీషనర్ స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆలయ కమాండ్ కంట్రోల్ వద్దకు వెళ్లి సి.సి కెమెరా ద్వారా భక్తుల రద్దీని పరయ్యవేక్షించి అధికారులుకు ,సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించడం జరిగినది. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 6000 మంది వరకూ పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. దాదాపు 15 లక్షల వరకూ భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అన్ని డిపార్ట్మెంట్ ల సమన్వయంతో ఈ దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు పోలీస్ సిబ్బంది గతం లోకంటే బాగా పనిచేసారు. నవరాత్రులకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు ,డి.సి.పి. గౌతమి షాలి, దేవస్థాన ఈ ఓ కె. ఎస్. రామారావు, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, వన్ టౌన్ ఇన స్పెక్టర్ గురుప్రకాష్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ముగిసిన మద్యం షాపుల లాటరీ

**అత్యంత పారదర్శకంగా లాటరి నిర్వహణ:జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబర్ 14సూర్య న్యూస్:** జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోద వారంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే ఈ రోజు స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అన్ రిజర్వ్డ్ కేటగిరీ లెకపాయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.





## కె.రవికుమార్ ఆధ్వర్యంలో కండ్రికలో అన్నదానం

**ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వరరావు**

**కండ్రిక ప్రజాశక్తి నగర్ లో అన్నదానం**

**విజయవాడ అక్టోబర్ 14 సూర్య న్యూస్** దసరా పండుగను పురస్కరించుకుని 64వ డివిజన్ పరిధి కండ్రిక ప్రజాశక్తి నగర్ లో ఉన్న దుర్గాదేవి అమ్మవారి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఉత్సవాల్లో అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 64 వ డివిజన్ టిడిపి నాయకులు కె.రవికుమార్, వరలక్ష్మి, దేవస్థానం కమిటీ కార్యదర్శి రౌతు దుర్గారావు, కమిటీ సభ్యులు ఖడ్గవల్లి నాగరాజు, కె .రమణ, జి కోటేశ్వరావు, పి అప్పలనాయుడు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

**జగ్గయ్యపేట అక్టోబర్ 14 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి సోమవారం భక్తులు విరివిగా విరాళాలు సమర్పించుకున్నారు. కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కడవకల్లు గ్రామస్తులు యాదమరెడ్డి హరికృష్ణ ప్రసాద్, కృష్ణ జ్యోతి దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకములకు 40 వేల రూపాయలు, నల్గొండ జిల్లా దొండపాడు గ్రామ వాస్తవ్యులు అన్నపురెడ్డి జై కిషోర్ రెడ్డి 10బీ016 రూపాయలు,ఖమ్మం పట్టణం ద్వారకా నగర్ వాస్తవ్యులు తుళ్లూరు శ్రీనివాసరావు 5116 రూపాయలు విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసారు.



# పల్లె పండుగ కార్యక్రమం ద్వారా జిల్లాలో రూ. 82 కోట్లతో 1562 పనులకు శ్రీకారం

**కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో రూ.41.62 లక్షలతో ఫార్మ్ పాండ్స్**

**సిసి రోడ్లు, గోకులాలు, ఫీల్డ్ చానల్స్ తదితర అభివృద్ధి పనులకు భూమి పూజ చేశాం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 14 సూర్య న్యూస్** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా రూ.82 కోట్లతో 1562 పనులకు శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కోడుమూరు నియోజకవర్గం లోని కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో "పల్లె పండుగ వారోత్సవాల్లో" భాగంగా ఇందిరమ్మ కాలనీలో మంజూరైన రోడ్లు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.4500 కోట్లతో 30 వేలకు పైగా పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో రూ.82 కోట్లతో 1562 అభివృద్ధి పనులను చేపట్టనున్నామని కలెక్టర్ తెలిపారు. కాగా కోడుమూరు నియోజక వర్గంలో రూ.12.65 కోట్లతో, కర్నూలు మండలంలో రూ. 4.28కోట్లు,గొందిపర్ల గ్రామంలో రూ.41.62 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని కలెక్టర్ తెలిపారు.. గొందిపర్ల గ్రామంలో రూ.14లక్షలతో 8 ఫామ్ పాండ్స్, రూ.6.15 లక్షలతో ఫీల్డ్ చానల్స్, రూ.12 లక్షలతో సిసి రోడ్స్, రూ. 4.6 లక్షలతో గోకులాలు, ఇతర పనులకు రూ.4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొదటి దశలో ఈ పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద మళ్లీ ఏప్రిల్ నెలలో కూడా కొత్తగా పనులు చేపట్టే అవకాశం ఉందని ఈ విధంగా నిరంతరంగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. గ్రామ సభలు నిర్వహించుకొని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు.. గ్రామాలకు రోడ్లు అవసరం కాబట్టి మొదటి దశ లో ముందుగా రోడ్ల నిర్మాణంతో పాటు గోకులాలను కూడా పూర్తి చేయడం జరుగుతుందని, రెండవ దశలో డ్రెయిన్స్ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, ప్రజల సహకారంతో పనులు పూర్తి చేయడం జరుగుతుందని గ్రామాభివృద్ధికి ఇంకా అవసరమైన పనులు ఏమైనా ఉంటే ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ గ్రామస్థులకు సూచించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ "పల్లె పండుగ" కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి పల్లెలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రమంతటా అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల 500 కోట్ల రూపాయలతో 30 వేల పనులను చేపడుతోందని తెలిపారు.. అలాగే 3 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు, 500 కిలోమీటర్ల బిటి రోడ్లను, 25 వేల గోకులాలను, 10 వేల ఎకరాల నీటి సంరక్షణ కందకాలను అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనుందని ఎంఎల్ఏ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మన రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, ఇప్పటికీ కూడా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోలేకపోతే భావితరాల భవిష్యత్తు నాశనం అయిపోతుందని, అందుకే ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం ద్వారా పల్లెలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొకటిగా పథకాలను అమలు చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతోందని, దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ పథకం కూడా ముఖ్యమంత్రి వర్యులు అందజేయ నున్నారన్నారు.. కూటమి ప్రభుత్వం రావడం వల్ల తిరిగి రాష్ట్రాన్ని పునర్నిర్మించు కోవడానికి మంచి అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిపిఓ భాస్కర్, సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







## తాళ్లపూడి నవాదుర్గ దేవి రధోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే



**తాళ్ళపూడి అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** విజయదశమి సందర్భంగా అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని,అందరూ సుఖ సంతోషాల తో ఉండాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు తాళ్లపూడి శ్రీ నవదుర్గ పరివార సహిత కనకదుర్గ ఆలయం లో శనివారం దసరా ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఆలయ మర్యాదలతో నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు దసరా మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం లో అమ్మవారికి రదోత్సవ కార్యక్రమాన్ని ప్రారంబించారుఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల అక్టోబర్ 14 సూర్య న్యూస్:** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు






పల్లె పండుగ వారోత్సవాలు నిర్వ హిస్తున్నామని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, డ్వామా పిడి జనార్దన్ రావు, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగానే చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదిలో కనీసం వందరోజుల వేతన ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 23 నిర్వహించిన గ్రామసభలలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**కావలి మాజీ ఎమ్మెల్యే సూచనలు**

**కావలి అక్టోబర్ 14 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కావలి నియోజక వర్గ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామ్



రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు. తుఫాను సమయం లో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం మరియు పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు మరియు ప్రజలందరూ అప్రమత్తం గా వుండి అవసరమైతే తప్ప బయటకి వెళ్లకుండా ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చెట్ల కింద మరియు కరెంటు స్తంభాల వద్ద ఉండకూడదని జాగ్రత్తలు వహించాలని కోరారు, ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఎట్టి సమయం లో వేటకు వెళ్ళకుండా అప్రమత్తం గా ఉండి సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరారు.. ఎప్పుడైనా ప్రజలకు తన అండగా ఉంటానని తన అవసరం ఏమైనా ఉంటే ఫోన్ చేయొచ్చు అని చెప్పారు.

## వ్యక్తి కిడ్నాప్ కలకలం




**హిందూపురం అక్టోబర్ 14సూర్య న్యూస్** మద్యం షాపుల లాటరీలో చిలమత్తూరు మండలానికి చెందిన వ్యక్తి రంగనాథ్ కిడ్నాప్ కల కలం రేపింది.వివరాల్లోకి వెళ్ళితే లేపాక్షి మండలం షాప్ నెంబర్ 57 మద్యం షాపు చిలమత్తూరు మండలం యజ్ఞ శెట్టిపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ కు దక్కింది.ఈ విషయం జీర్ణించుకోలేని లేపాక్షి గ్రామానికి చెందిన సి ఎస్ మంగేస్ తొ పాటు మరికొంత మంది కలిసి రంగనాథ్ ను కిడ్నాప్ చేసినట్లు తెలిసింది.ఈ విషయం తెలుసుకొన్న రంగనాథ భార్య అశ్విని పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## అమ్మవారి గ్రామోత్సవం



**నందిగామ అక్టోబర్ 14సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మునగచర్ల గ్రామంలో నవరాత్రులు మహోత్సవాలు ముగించుకుఆదివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధులలో మేళ తాళాలతో బాణసంచా రన తో కోలాటంతో కోలాహలంగా అంగరంగ వైభ వంగా పూలతో అలంకరించిన భారీ ఊరేగింపుగా అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**శంకుస్థాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం అక్టోబర్14 సూర్య న్యూస్:** అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం మండలంలో పలు గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండలం రావులపాడు గ్రామం మల్లాయిదొడ్డిలో 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు.మరియు రావులపాలెం గ్రామంలో ఉన్న పార్కులో 50 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ఆధునికీకరణ మరియు డంపింగ్ యార్డు ఆధునీకరణ అలాగే టాయిలెట్స్,షెడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన మరియు పోలీస్



స్టేషన్ పక్కన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ కు శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే రావులపాలెం గ్రామంలో పంచాయితీ సమీపంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన రజక కమ్యూనిటీ హాలును ప్రారంభించారు.కొమరాజులంక గ్రామంలో28 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపన చేశారు.ఈతకోట గ్రామంలో 43 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య, గ్రామ సర్పంచ్ లు , ఎం.పి.టి.సి లు, జెడ్.పి.టి.సి కూటమి నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**ఎటపాక అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన ఎటపాక మండలం గన్నవరం సమీపంలో చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా వేలేరు పాడు మండలం , రుద్రం కోట గ్రామానికీ చెందిన గాదె అనిల్ (38)వృత్తి రీత్యా కూనవరం నుండి భద్రాచలం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గన్నవరం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియ ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును ఏటపాక పోలిసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తజన సందోహం మధ్య రమనణీయంగా సాగిన మాల మల్లేశ్వరుడి రథోత్సవం

**హొళగుంద అక్టోబర్ 14 సూర్య న్యూస్:** దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి రథోత్సవం సోమవారం రాత్రి కన్నుల పండుగ రమనీయంగా సాగింది. ఆలయ కమిటీ నిర్వాహకుల



ఆధ్వర్యంలో రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కొండపై వెలసిన మాల సహిత మల్లేశ్వర స్వామి మూల విగ్రహాలకు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సింహాసన కట్టపై అధిష్టించిన ఉత్సవ విగ్రహాలకు పురోహితులు అభిషేకాలు మహా మంగళహారతి ఆకు పూజ కుంకుమార్చన బిల్వార్చన తదితర పూజలను నిర్వహించారు. బన్నీ ఉత్సవంలో భాగంగా నిర్వహించబడే పంచామృతాభిషేకం రుద్రాభిషేకం బండారార్చన రథసంస్కారము మరియు రతాంగ హెూమము తో పాటు సాయంత్రం రథోత్సవాన్ని భక్తుల కోలాహలాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రాచీన ఆచారం ప్రకారం భలే గ్రామం నుంచి దేవరగట్టుకు కుంభం గజమాల చేరటంతో రతంగా ఇతర ప్రత్యేక పూజ అనంతరం స్వామివారి రథోత్సవాన్ని అశేష భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య ఎదురు బసవన్న గుడి వద్దకు వైభవంగా లాగారు తిరిగి అక్కడి నుండి సింహాచల కట్ట వద్ద యథాస్థానానికి చేర్చడంతో రథోత్సవ కార్యక్రమం ముగిసింది. భక్తులు చప్పట్లతో రతంగ సంస్కారము చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. ఉత్సవాన్ని తిలకించటానికి నేరనికి తండా కొత్తపేట గ్రామస్తులు పాటు సుమారు ఆలూరు నియోజకవర్గం లోని 20 గ్రామాల ప్రజలు సైతం భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వెంకట్రామయ్య,ఆలూరు సిఐ శ్రీనివాస నాయక్, మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై బాల నరసింహులు బందోబస్తును నిర్వహించారు.

## మంత్రి పొంగులేటి పర్యటన విజయవంతం చేయాలి

**:ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** పినపాక నియోజకవర్గంలోని నేడు బూర్గంపాడు, మణుగూరు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పారదర్శకంగా 105 మద్యం దుకాణాల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల అక్టోబర్ 14 సూర్య న్యూస్:** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.




సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డిప్పు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్, ఏఎస్పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా ముగిసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నెల 16 నుంచి నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయాలని సూచించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 105 మద్యం దుకాణాల లైసెన్సులకు గాను 2221 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల ద్వారా 40 కోట్ల 42 లక్షల లక్షల మొత్తం వసూలు అయిందన్నారు. లక్కీ డిప్ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క దుకాణదారునికి టోకెన్ నెంబర్ కేటాయించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన దుకాణదారులు వార్షిక ఫీజు మొత్తంలో 1/6 వంతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారందరికీ ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ద్వారా ప్రొవిజనల్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారిలో ఎవరైనా దుకాణదారుడు డిఫాల్ట్ అయితే రిజర్వ్ 1 మరియు 2 కు కేటాయించేందుకు ఎంపిక చేసామన్నారు.

# వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు

**సురక్షిత జిల్లా - భయాందోళనలు వద్దు...జిల్లా కలేకర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబర్ 14సూర్య న్యూస్:** ఒక సురక్షిత ప్రాంతమని భయాందోళనలు లేకుండా మెడికల్ విద్యార్థులు విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మెడికల్ విద్యార్థులకు సూచించారు.సోమవారం నుండి ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి హాజరైన విధ్యార్థులతో సమావేశమయ్యారు.ఈ ఏడాది నుండే పాడేరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలని 50 మందికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించడం జరిగింది. కాగా 42 మంది విద్యార్థులు ప్రవేశం పొంది కళాశాలకు హాజరయ్యారు.వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాలకు ఆహ్వానించిన కళాశాల యాజమాన్యం వారందిరితో సమావేశం ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి మెడికల్ తరగతులు నిర్వహించాలన్న పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా ఇంజినీరింగ్ అధికారులు అత్యంత కృషి చేసి మెడికల్ కళాశాలతో పాటు అనాటమీ, ఫిజియాలజి, బయో–కెమిస్ట్రీ ల్యాబులు, తదితరాలు పూర్తి చేసి అందివ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా కొంత మంది తల్లిదండ్రులు పాడేరు అంటే వెనుకడుగు వేస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు అని కలెక్టర్ పేర్కొన్నారు.15 ఏళ్ళ క్రితం తీవ్రవాద ప్రభావం ఉండేదని, ప్రస్తుతం తీవ్రవాదుల నుండి ఎటువంటి చర్యలు లేవని తెలిపారు.చాలా మంది దీనిని రిమోట్ ఏరియా అనుకుంటారని, కానీ రెండు గంటలలో విశాఖపట్నం చేరుకొని ఎక్కడికైనా వెళ్ళగలమని వివరించారు. జిల్లాలో సుమారు 1100 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే





పనులు జరుగుతున్నాయని, త్వరలో అవి పూర్తీ చేస్తామని చెప్పారు. అత్యంత ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు గురికాకుండా వైద్య విద్యను అభ్యసించాలని కోరారు.అన్ని రకాలుగా రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు.మరో రెండు మూడు నెలలలో అన్ని సౌఖర్యాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, ఆటస్థలం కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకున్న వారికి అవుట్ పేషంట్లు, ఇన్ పేషంట్లు అందుబాటులో ఉంటారని, ఇక్కడ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సికిల్సెల్ అనీమియా, మలేరియా లాంటి వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు కూడా వస్తాయని, వాటిపై అధ్యయనం చేయడానికి మెడికల్ విద్యార్థులకు అవకాశాలు ఉంటాయని, అదే విధంగా గిరిజన రోగులకు సేవలందించే అవకాశం కలగటం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఆయా శాఖల విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు విద్యార్థులను స్వంతంగా భావించి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గిరిజనులు కూడా వారి వారి సంప్రదాయాలతో పాటు ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారని, గిరిజనులు గౌరవప్రదంగా, మంచిగా ఉంటారని కలెక్టర్ తెలిపారు.సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ 2010లో వైద్య విద్యను అభ్యసించానని తెలుపుతూ ఆనాటి అనుభవాలను వివరించారు. అన్ని వృత్తులలోకి వైద్య విద్యకు ప్రాధాన్యత ఉందని, డాక్టర్ అంటే ప్రాణాలు రక్షించేవాడని, అంతటి ప్రాధాన్యత ఉన్న విద్యను అభ్యసించడం గర్వంగా భావించాలన్నారు.పాడేరు కళాశాలలో ప్రారంభమైన మొదటి బ్యాచ్ రానున్న బ్యాచ్ లకు ఆదర్శంగా, నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు.వారి తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యను పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.హేమలత దేవి, మెడికల్ సూపర్ వైజర్ ప్రో. విశ్వమిత్ర, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ బి శ్రీనివాస్, ఎపిఎంఎస్ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ డి. అత్చుం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 15 అక్టోబర్, 2024

# మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్

**మణుగూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** నేడు రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలంలో పర్యటించి పలు



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 3:30 నిమిషాలకు మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు ఆశ్రమ బాలికల హై స్కూల్ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:45 నిమిషాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి పోరిక బలరాం నాయక్, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యలతో హాజరై పీవీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్లో పినపాక నియోజకవర్గం స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలియజేశారు. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

### చిప్పగిరి కేజీబీవీ పాఠశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగ భర్తీకి

# దరఖాస్తులు ఆహ్వానం

### ఎంఈఓ. సావిత్రమ్మ

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్** చిప్పగిరి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ సావిత్రమ్మ



తెలిపారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ సావిత్రమ్మ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో నాన్ టీచింగ్ (అసిస్టెంట్ కుక్) ఉద్యోగానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఈ ఉద్యోగాన్ని ఔట్సోర్సింగ్ ప్రతిపాదికన 2024-25 విద్యా సంవత్సరానికి భర్తీ చేయడానికి అర్హులైన మరియు ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థుల నుండి అక్టోబర్ 7 నుండి అక్టోబర్ 15 వరకు ఆఫ్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తులను మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో నేడు సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, సంబంధిత మండల తాసిల్దార్ ద్వారా జారీ చేయబడిన నివాస ధ్రువీకరణ పత్రం కచ్చితంగా జరపరచాలని ఎంఈఓ తెలిపారు. దరఖాస్తులను ఈనెల 16న పరిశీలించి జిల్లా స్థాయి అధికారులకు పంపుతామన్నారు.

### వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు

# కేటాయించాలి

**మణుగూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** పినపాక నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యుజే (టీజేఎఫ్) మణుగూరు సబ్



డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ సోమవారం ప్రకటన లో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివసిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడం లేదన్నారు. జీతభత్యాలు లేకుండా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తూ జీవనం సాగిస్తున్న ఎంతోమంది జర్నలిస్టులకు తలదాచుకోవడానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ విషయంపై స్పందించి జర్నలిస్టుల న్యాయమైన ప్రధాన డిమాండ్ ను అమలు చేయాలని ఆయన కోరారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### జిల్లా పంచాయతీ అధికారిని సమత

**గోరంట్ల అక్టోబర్ 14 సూర్య న్యూస్** మూడు రోజులు భారీ వర్షాలు నమోదైన కారణంగా మండల వ్యాప్తంగా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా మండల అధికారులు



సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారిని సమత సూచించారు, సోమవారం పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం లో మండల స్థాయి అధికారులందరికి సైక్లోన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు, మండలంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు పంటలతో పాటు వాగులు వంకలు చెరువుల వద్ద ఎవరు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు, ఇప్పటికే నిండిన చెరువుల వద్ద ఇరిగేషన్ అధికారులు అప్పుడప్పుడు పర్యటించి ఎలాంటి గండి పడకుండా చెరువు కట్టలు కోతలకు గురికాకుండా చూడాలన్నారు, ఈ సమావేశం లో ఎంపీడీఓ పి. నరేంద్ర కుమార్ , తాసిల్దార్ మారుతి, పంచాయతీ ఇఓ ఆర్ డి శివన్న, గోరంట్ల డాక్టర్ కళ్యాణ శృతి, కొండాపురం డాక్టర్ మాధవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్,పంచాయతీ రాజ్ ఏఈ వర ప్రసాద్, హౌసింగ్ ఏఈ గణేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, ట్రాన్స్కో ఏ ఈ బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మునగచర్ల గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**నందిగామ అక్టోబర్ 13సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మునగచెర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా చివరి రోజైనా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని



అంటాయి. బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ఉట్టిపడేలా ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ అంగరంగ వైభవంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు పెద్దలు చిన్నలు ఆటపాటలు కోలాటలతో ఆడపడుచులు అందరూ కలిసి ఆనందంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు. యువతి యువకులు తదితరులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

### మున్సిపల్ అధికారుల తనిఖీలు...నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని విక్రయిస్తే చర్యలు

### ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు స్వాధీనం...దుకాణాదారులకు జారిమానాలు విధింపు

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 14 సూర్య న్యూస్** పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగుల వాడకంపై అంక్షలు ఉన్నప్పటికీ ఎమ్మిగనూరు పట్టణంలో విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల బ్యాగులు టీ కుప్పలుగా దొరికాయి. రోడ్ల పక్కన పండ్లు చిరు వ్యాపారుల వద్ద సైతం ప్లాస్టిక్ కవర్లు దొరికాయి. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లను డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పలు దుకాణాలలో జారిమానా



విధించారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లతోపాటు డిస్పోజల్ గ్లాసులను ప్రభుత్వ నిషేధించిందన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను అమ్మితే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి హెచ్చరించారు. ఎమ్మిగనూరు మున్సిపల్లోని దుకాణాలను మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్న దుకాణాల యజమానులకు రూ.10000 వేల చొప్పన జరిమానా విధించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయించొద్దని హెచ్చరించారు. కార్యక్రమము లో డి.ఈ.ఈ. నీరజ ,ఏ. ఈ. శరత్ చంద్ర, మరియు మదన్ కుమార్ ,సిబ్బంది పాల్గొన్నారు.

### పవన్ కు ఎంతమంది స్ఫూర్తి అంటూ

# చెల్లుబోయిన ప్రశ్న

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 14సూర్య న్యూస్** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈరోజు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. పరిపాలనలో



చంద్రబాబు తనకు స్ఫూర్తి అని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ సెటైర్లు వేశారు. పవన్ కు ఎంత మంది స్ఫూర్తి? అని ఆయన ప్రశ్నించారు. చేగువేరా తనకు స్ఫూర్తి అని గతంలో పవన్ చెప్పారని...ఇప్పుడేమో చంద్రబాబు తనకు స్ఫూర్తి అంటున్నారని ఎద్దేవా చేశారు. నిన్నటి వరకు సనాతనధర్మం పేరుతో డ్రామాలాడారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఎక్సైజ్ పాలసీపై కూడా చెల్లుబోయిన విమర్శలు గుప్పించారు. సొంతవారికి సంపద సృష్టించేందుకే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చారని మండిపడ్డారు. మద్యం టెండర్లకు దరఖాస్తు ప్రక్రియను రెండు రోజులు పొడిగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ప్రజలను తాగుబోతులు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కండక్టర్ నిజాయితీ - లక్ష రూపాయలు

# విలువైన బంగారం అప్పగింత

**కావలి అక్టోబర్ 14 సూర్య న్యూస్** ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు అల్లూరు బస్సులో శ్రీహరికోట కుమారి అనే ప్రయాణికురాలు బస్సులో తన క్యాష్ పర్సును వదలి



వెళ్లారు. సదరు బస్సు కండక్టర్ యన్ వెంకయ్య గమనించి, వెంటనే ఈ విషయం డిపో మేనేజర్ కు తెలియపరిచారు. డియం ఆదేశాల మేరకు సూపరిం డెంటెంట్ ( ట్రాఫిక్ ) యం రామకృష్ణ పర్సులోని ఆధారాల మేరకు ఆ ప్రయాణికురాలిని పిలిపించి, బస్సు కండక్టర్ యం వెంకయ్య మరియు ఇతర సిబ్బంది సమక్షంలో పర్సులోని దాదాపు ఒక లక్ష విలువ చేసే బంగారం మరియు మూడువేల ఆరువందల యాభై రూపాయలు నగదు ప్రయాణికురాలు కుమారికి అప్పగించారు. కండక్టర్ వెంకయ్య ను డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినందించారు.

### పుట్టపర్తి లో ప్రారంభమైన...

# మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ

### జిల్లా ఎస్పీ వి.రత్న ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

### కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ..హాజరైన పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ

**శ్రీ సత్యసాయి బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా మద్యం దుకాణాలకు సంబంధించిన లాటరీ ప్రక్రియ సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి ఆరామం







లో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మద్యం దుకాణాల కేటాయింపుకు సంబంధించి నిర్వహి స్తున్న లాటరీ సందర్భంగా జిల్లా ఎస్పీ వి రత్న ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని ట్రాఫిక్ సైతం దారి మళ్ళించారు. కార్యక్రవ ానికి డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ ఎస్.ఈ గోవింద నాయక్ ఇతర అధికారులు హాజ రయ్యారు. మద్యం దుకా ణాలకు లాటరీ ద్వారా ఎంపిక చేపట్టిన విషయం తెలిసిందే. జిల్లాకు సంబంధించి మొత్తం 27 మద్యం దుకాణాలు ఉండగా వీటికి జిల్లా వ్యాప్తంగా 1460 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా పుట్టపర్తి రూరల్ పరిధిలోని మద్యం దుకాణానికి 47 దరఖాస్తులు వచ్చాయి. అత్యల్పంగా హిందూపురం రూరల్ పరిధిలోని మద్యం దుకాణానికి ఆరు దరఖాస్తులు వచ్చాయి. ఈరోజు తీసే లక్కీ డ్రా అనంతరం మద్యం దుకాణాలను సంబంధిత లాటరీ విజేతలకు కేటాయిస్తారు. లక్కీ డ్రాలో మద్యం దుకాణం దక్కించుకున్న వారు వారు కట్టిన దరఖాస్తు ధర రెండు లక్షలను డిపాజిట్ కింద తీసుకొని, తక్కిన డిపాజిట్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఈనెల 16వ తేదీ నుంచి మద్యం దుకాణాలను ప్రారంభించుకోవచ్చని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# ఏటిగట్టు ప్రాంతంలో ఏరులై పారుతున్న నాటుసారా..!

### యదేచ్ఛగా సారా తయారీ, అమ్మకాలు..?...చెట్టుగళ్ళ పేటలో మూడు పూలు ఆరు కాయలు బెల్ట్ షాపులు...ముడుపుల మత్తులో అధికారులు..!

**తూర్పుగోదావరి /సీతానగరం అక్టోబర్ సూర్య న్యూస్:-** ఏటిగట్టు ప్రాంతంలో నాటు సారా తయారీ, అమ్మకాలు








యదేచ్ఛగా జరుగు తున్నాయి. భౌగోళికంగా మండలంలోని గ్రామాలు గోదావరి నది పరివాహక లంకలు, కొండలు, కోనలు, చిట్టడవులు తో పాటు తోటలు విస్తృతంగా ఉండడంతో ఈ ప్రాంతాల్లో నాటు సారా తయారీ బట్టీలు భారీగా ఉన్నాయి. ప్రధాన కేంద్రంగా దేవారం గ్రామ పరిసరాలు నాటు సారా తయారీ బట్టీలకు నిలయంగా ఉన్న సంగతి ఎక్సైజ్ , పోలీస్ శాఖలకు తెలిసిందే. ఈ ప్రాంతాలను ఆనుకొని అచ్చియపాలెం, చీపురుపల్లి, పెద్ద కొండేపూడి, చినకొండేపూడి, రాపాక బీసీ కాలనీ, లంకూరు ఏటిగట్టు, నల్గొండ , వెదుళ్ళపల్లి, పురుషోత్తపట్నం , బొబ్బిలంక, ముగ్గళ్ళ, ఇనుగంటి వారి పేట తదితర గ్రామాల్లో నాటుసారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సారాతయారీ కేంద్రాల నుంచి వచ్చిన సారాను అక్రమార్కులు ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్ముకుంటూ మిగతా సమయంలో అనధికారికంగా చెట్టుగళ్ళ పేటలో బెల్టు షాపులు దొరకని బ్రాండ్లు బ్రాండ్లు నిర్వహిస్తూనే అధిక ధరలకు మద్యాన్ని అమ్ముకుంటూ సామాన్యులను, కూలీలను , కార్మికులను ఆర్థికంగా దోచుకుంటూ వారి జీవితాలను గుల్ల చేస్తూ లక్షలాది రూపాయల మేర సారాజులు అక్రమ సంపాదన చేస్తున్నారని మండలం లో తీవ్ర ఆరోపణలు







వినిపిస్తున్నాయి. మండలంలో నాటు సారా తయారీ కేంద్రాలు, విక్రయాలు జరిగే ప్రాంతాలు, విక్రయ దారులు , వారి వెనక లోపాయి కారిగా మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలు, నాయకులు సమాచారం అంతా పోలీస్, ఎక్సైజ్ శాఖలలో క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికార వర్గాల వరకు తెలిసినప్పటికీ నాటు సారా తయారీ కేంద్రాల పైన విక్రయదారుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు ఏనాటికి అమలు కావడం లేదని మండల ప్రజల్లో నిర్లిప్తత వ్యక్తం అవుతుంది. సారా మాఫియా క్రింది స్థాయి ఎక్సైజ్ , పోలీస్ సిబ్బందికి భారీ స్థాయిలో ముట్టచెప్తున్న ముడుపుల మత్తు లో మత్తులో పడి సారాజుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు విమర్శిస్తున్నాయి. గత ప్రభుత్వం లో ఎక్సైజ్ శాఖ విభజన చెంది ప్రత్యేకంగా సెబ్ అనే ప్రత్యేక విభాగంగా ఏర్పడినప్పటికీ 90 శాతం మేర విధి నిర్వహణలో వైఫల్యం చెందిందని విమర్శలు వెల్లువెత్తిన సంగతి విదితమే. దాంతో మండలంలో గత ఐదేళ్లు సారా మాఫియా చెలరేగిపోయిందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్సైజ్ శాఖ లో సెబ్ విభాగం విలీనం కావడంతో ఆ శాఖ కు పూర్వ వైభవం వచ్చి అధికారం తో పాటు సిబ్బందితో బలోపేతంగా మారింది. కూటమి ప్రభుత్వం నూతన పాలసీ మేరకు నాటుసారా తయారీ కేంద్రాల పైన, విక్రయదారులపైన ఎక్సైజ్ ,పోలీస్ శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## బ్రహ్మసూత్ర మల్లన్న స్వామి వార్షికోత్సవం సందర్భంగా విశేషపూజలు

**కొవ్వూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్ :** కొవ్వూరు టోల్ గెట్ సమీపాన ఉన్న గోదావరి ఒడ్డు న వెలసియున్న శ్రీ ప్రకృతి రావణబ్రహ్మ శివాలయం క్షేత్రంలోని మన బ్రహ్మసూత్ర




మల్లన్న స్వామి వార్షికోత్సవం సందర్భంగా మరియు ఆ రోజు కార్తీక పౌర్ణమి బ్రహ్మ సూత్రం మల్లన్న స్వామికి విశేషంగా పూజలు అభిషేకములు మరియు కార్తీక మాస వనభోజనములు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగును కావున భక్తులందరూ ఈ అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాం కనుక మమ్మల్నిఈ నంబర్స్ లో సంప్రదించవలసిందిగా కోరుచున్నాము మా నంబర్స్ సురేష్ 93949 79999 ,పసివేదల గోపి 88976 31638 అని శివ సేవకులు తెలిపారు.

## పురుగుల మందు తాగి యువతి మృతి

**ఆత్రేయపురం అక్టోబర్14 సూర్య న్యూస్:** పురుగుల మందు తాగి యువత మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మర్లపాలెం గ్రామానికి చెందిన సురేఖ వయసు 23 సంవత్సరాలు, అయితే ఈమెకు వివాహం కాలేదని ఈమె ప్రస్తుతం పేరవరం పోస్ట్ ఉమెన్ గా పనిచేయుచున్నది.తండ్రి చనిపోయినాడు. తల్లి, సోదరుడు ఉన్నారు. సోదరుడికి వివాహం కాలేదు. హైదరాబాద్ సాఫ్ట్ వెర్ కంపెనీలో పనిచేయుచున్నాడు. వీరు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తూ, సురేఖ తనకు వివాహం అయితే తన తల్లి సోదరుడు ఆర్థికంగా నష్టపోతారని భావించి 30వ తారీకు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పేరవరం పోస్ట్ ఆఫీస్ దగ్గర పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈమెను వెంటనే జిఎస్ఎల్ హాస్పటల్ చికిత్స అందిస్తుండగా ఆమె చికిత్స పొందుతూ చనిపోయిందని. ఈ విషయంపై ఆమె బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ పి పెద్దిరాజు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు



**ప్రకాశం అక్టోబర్ 14సూర్య న్యూస్** రాచర్ల తహశీల్దార్ గా లోకసాని వెంకటేశ్వర్లు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటేశ్వర్లు అర్ధవీడు డిప్యూటీ తహశీల్దార్ విధులు నిర్వహించారు. బదిలీపై వెంకటేశ్వర్లు రాచర్ల కు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లకు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా పరిచయం చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### తుఫాన్ పట్ల ప్రజలు
## అప్రమత్తంగా ఉండాలి

**కుట్టు బోయిన బ్రహ్మనందం**

**కావలి అక్టోబర్ 14 సూర్య న్యూస్** కావలి ప్రాంతానికి తుఫాను ప్రభావం అధికంగా ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు అప్రమత్తం కావాలని బిజెపి కావలి



పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మనందం సూచించారు.కావలి ప్రాంతంలో తుఫాను ప్రభావం అధికంగా ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు అప్రమత్తం కావాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మనందం తెలియజేశారు. అక్టోబర్ 17వ తేదీ వరకు అత్యధిక వర్ష పాతం నమోదయ్యే అవకాశం ఉండటం, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి ప్రతి క్షణం ఎంతో బాధ్యతగా పనిచేయాలని అధికారులను కోరారు. కావలి పట్టణ పరిధిలో వర్షపాతం అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున పాత భవనాలలో నివశించే వారు బయటకు వచ్చి బస చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా అక్టోబర్ 14,15,16,17 తేదీల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్దులు ఇల్లు విడిచి బయటకు రావద్దని కోరారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది వార్డు సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.

### అక్టోబరు 16 నుంచి ఇసుక రీచ్ లు ప్రారంభం కానున్నట్లు
## సిసి కెమెరాలు రానున్న 24 గంటల్లో ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 14 సూర్య న్యూస్:** రాజమండ్రి జిల్లా కలెక్టర్ సమావేశంలో ఈనెల అక్టోబరు 16 నుంచి ఇసుక రీచ్ లు ప్రారంభం కానున్న దృష్ట్యా



సిసి కెమెరాలు రానున్న 24 గంటల్లో ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్రతి రీచ్ పాయింట్ కు 4 నుంచి 6 ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు కోసం పోల్స్ సిద్ధం చేయాలన్నారు. తదుపరి మాత్రమే ఇసుక రిచ్ వద్ద త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆర్డీవో లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, సిపివో ఎల్. అప్పలకొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా పంచాయితీ అధికారి బి. శ్రీనివాస రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎండీ అలీముల్లా, జిల్లా హార్టీకల్చర్ అధికారి బి. సుజాత కుమారి , తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమానికే మక్కువెక్కువ..?

**చాణిక్య ఆలోచనలతో అంతా నేను చూసుకుంటా..! ... ఆ కార్పొరేట్ సంస్థకు అండగా ఎన్నెన్నో శక్తులు**

**అందరూ మనవాళ్లే.. నేను చూసుకుంటా..!...పార్కింగ్ కోసం రహదారులు వాడుకునేటోళ్లకి.. వాడుకున్నంతా..!**

**నోటీసులు ఇచ్చిన స్పందన లేదాయే..!....అవినీతి అధికారులకు ఆయనే.. అభయహస్తం..!**

**లక్షల్లో దోచుకుని వేలల్లో ఇచ్చాడటా.!....ఆయనపై గుర్రుగా ఆ కార్పొరేట్ వ్యాపారి.!..తెర వెనుక చక్రం తిప్పిన వ్యాపార (వి) నాయకులు ఎవరు..?**

**మణుగూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్:** ఏజెన్సీలో ప్రాంతంలో అక్రమ కట్టడాలకు అధికారగణం బడాబాబులకు




మక్కువెక్కువ చూపుతున్నారు. సామాన్య ప్రజలు రేకుల గుడిసెలు వేసుకుంటే..చట్టాలను ఉల్లంఘించారంటూ కూలగొట్టే వరకు భారీ భద్రత నడుమ గూడిసెలను నేలమట్టం చేసే వరకు నిద్రపోరని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అలాంటిది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏజెన్సీ మండలం మణుగూరు, సమితిసింగారం పంచాయితీ పరిధి, అశోక్ నగర్ లో ఓ గిరిజనేతరుడు ఊరి నడిబొడ్డున ప్రధాన రహదారి ప్రక్కనే జి ప్లస్ 3 బహుళ భవనం నిర్మిస్తే అధికారులకు అధికన్పించ లేదా.. అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదినుండే గిరిజన సంఘాల నేతలు మండల అధికారులకు మెమోరాండాలు అందించిన వారిలో చలనం లేకుండా పోయిందని, దీనితో వారితీరుపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంఘాల నుండి ఎటువంటి ఇబ్బందులు రాకుండా సామా, ధాన, బేదా, దండోపాయాలతో చాణిక్య ప్రదర్శన చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**చాణిక్య తెలివితేటలు:-** ఆచార్య చాణక్యుడు గొప్ప పండితుడు. తన తెలివి తేటలతో ఒక సాధారణ బాలుడైన చంద్రగుప్తుడిని చక్రవర్తిగా చేశాడు. సరిగ్గా ఇదే తంతు చాణిక్య తెలివితేటలకు ధీటుగా గిరిజనేతరుడు ఓ.. వ్యాపారి తన ఆలోచనల తొాడు, (వి)నాయకులు అంతా.. కలిసి పవర్, పలుకుబడిని ప్రదర్శించాడు. ఇంకేముంది ఆయన కలలు కన్నా బహుళ అంతస్తుల భవనం కల సాకారమైంది. అక్రమమే అని తెలిసిన అది సక్రమమే అన్నట్లు ఆ అధికారులు ఆయన వైపే మొగ్గ చూపడంతో.. ఏజెన్సీ మండల కేంద్రమైన మణుగూరులో ఓ కార్పొరేట్ వస్త్ర షాపింగ్ సముదాయం ఏర్పాటైంది. గిరిజన ప్రాంతం కావడంతో ఏమైనా సమస్యలు వస్తాయని ముందే గ్రహించిన కార్పొరేట్ వ్యాపారి భవన నిర్వహకుడితో మంతనాలు



చేసినట్లు సమాచారం. ఇక్కడి వారందరూ నాకు సుపరిచితులేనని, కార్పొరేట్ నిర్వహకుడి దగ్గర మామూళ్లుగా లక్షల్లో నొక్కేసి వేలల్లో వేదజల్లినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనితో కార్పొరేట్ వ్యాపారి ఆ గిరిజనేతరుడిపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.

**అదినుండే విమర్శలు:-**

సింగారం పంచాయితీలోని అశోక్ నగర్ ప్రాంతంలో అక్రమంగా ఇటీవల నిర్మితమైన జి ప్లస్ 3 భవనంపై అది నుండి అనేక విమర్శలు వెలువెత్తుతున్నాయి. పాత షెట్టర్, హౌసింగ్ ఇంటి పన్నుతో జి ప్లస్ 3 భవనం నిర్మించడంపై మండల ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయిన ధోరణి మార్చు కోకుండా వర్తకులతో చేతులు కలిపి అతి తక్కువ సమయంలో రాత్రి పగలు అనే తేడా లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం పూర్తి చేశారు. కార్పొరేట్ వస్త్ర సముదాయం నిర్వాహకులతో నెలకు లక్షల్లో ఒప్పందం చేసుకొని ఈ అక్రమ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. అక్రమంగా, నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించిన భవనం ఎప్పటికైనా భారీగా ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మేధావి వర్గం, పలువురు రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**రాజకీయ పార్టీలతో అభివృద్ధి శూన్యం:-** ఏజెన్సీ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున కార్పొరేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, అలా వచ్చినప్పుడే మణుగూరు ప్రాంతం నిజమైన అభివృద్ధి జరిగినట్లు అని (వి)నాయకులు కితాబిచ్చారు. అంటే ప్రభుత్వాల వల్ల అభివృద్ధి జరగడం లేదని, వారి స్వప్రయోజనాల కోసమే రాజకీయ పార్టీల నాయకులు పని చేస్తున్నారని, వారి వలన ఎక్కడ అభివృద్ధి జరగడం లేదని (వి) నాయకుల మనసులో మాట స్పష్టంగా



చెప్పకనే చెప్పారు.

**పార్కింగ్ ఇక్కట్లు:-** అక్రమ బహుళ భవనంలో కార్పొరేట్ వస్త్ర సముదాయాన్ని ప్రారంభించిన నాటి నుండే అనేక విమర్శలు ఎదుర్కొంటుంది. అనుమతులు లేకుండా జి ప్లస్ 3 నిర్మించిన భవనంలో ప్రజలను ఆకర్షించేందుకు రంగు రంగుల కాంతులతో దసరా పండుగకు ముందే కార్పొరేట్ వస్త్ర షాపింగ్ మాల్ ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు క్యూ కట్టడంతో వాహనాల పార్కింగ్ కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ చేయడానికి స్థలం లేకపోవడంతో కార్పొరేట్ మాల్ ప్రక్కన ఉన్న గల్లీలో, దుకాణాల ముందు, ప్రధాన రహదారిపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ప్రధాన రహదారిపై మార్జిన్ దాటి నిలిపిన వాహనాలను చలనాలతో క్లిక్ మన్పించే పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని చుట్టుపక్కల వారు విమర్శిస్తున్నారు. కార్పొరేట్ మాల్ రావడం వలన మా దుకాణాల ముందు వాహనాలు అడ్డు నిలపడంతో కస్టమర్లు వెనుదిరిగి పోతున్నారని వారు వాపోతున్నారు. చుట్టుపక్కల నివాసాలు వుండే ప్రజలు ప్రధాన రహదారికి రావాలంటే రోడ్డుకు అడ్డంగా వాహనాల పార్కింగ్ చేయడంతో పాదచారులు, వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**సమితి సింగారం గ్రామపంచాయితీ సెక్రెటరీ శ్రీకాంత్ వివరణ:-** ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన జి ప్లస్ 3 భవన నిర్వహకుడికి నోటీసులు అందజేసాం. మీ దగ్గర ఎటువంటి డాక్యుమెంట్లు ఉన్నాయో అవి తీసుకోని రావాలని నోటీసు ఇచ్చాము. అయిన ఇంతవరకు ఆయన నుండి స్పందన లేదు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండుగ

**రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది**

**ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది:ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ/కంచికచర్ల అక్టోబర్ 14సూర్య న్యూస్** రాష్ట్రంలో గత టీడీపీ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఐదేళ్లలో ఎక్కడా ఒక్క రోడ్డు నిర్మాణం కూడా జరగలేదు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా



రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 పనులు నందిగామ నియోజకవర్గంలో 20 కోట్లతో అభివృద్ధి పనులు. ఒక్క కంచికచర్ల పట్టణంలోని కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జనసేన సమన్వయ కర్త తంబళ్ళపల్లి రమాదేవి.గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం నాడు కంచికచర్ల పట్టణంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామసభలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు.జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు.అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలలో అధిక వర్షాలు కురిసే అవకాశం కోతలు చేపట్ట వద్దు

**రానున్న 4 ,5 రోజుల అత్యంత అప్రమత్తంగా ఉండాలి**

**రెవిన్యూ,వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**మంగళవారం 3 గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీ చేస్తా - కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్14 సూర్య న్యూస్:-** కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారులు ,తహసిల్దార్, ఎంపిడిఓ ఇతర క్షేత్ర స్థాయి అధికారులతో అధిక వర్షాలు, తుఫాను హెచ్చరికల నేపథ్యంపై , పల్లె పండుగ, రెవిన్యూ, కలెక్టరు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కలెక్టర్ నిర్వహించే వీడియో





కాన్ఫరెన్స్ సమావేసానికి మండలస్థాయి అధికారులు ఒక్క చోట నుంచే హాజరు కావాలని ఆదేశించారు.రెవిన్యూ డివిజనల్ అధికారులూ వర్షపాతం నమోదైన వివరాలు, రానున్న రోజుల్లో నమోదు కానున్న నేపథ్యంపై విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలను జాగ్రత్తగా గమనించి తగిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు.జిల్లాలో వ్యవసాయ అధికారులు 2555 మెట్రిక్ టన్నుల ధాన్యం కోతలు జరిగినట్లు తెలుస్తోంది. ఆమేరకు ఆ ధాన్యం ఓపెన్ మార్కెట్ కు వెళ్లిందా..? లేదా అన్నది..? నిర్ధారణ చేసుకోవాలన్నారు. వాటి వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చెయ్యాలని పేర్కొన్నారు.పి ఆర్ 126 లేదా ఇతర ఫైన్ వెరైటీ ధాన్యం అమ్మకాలు పై దృష్టి పెట్టాలని అన్నారు. గన్ని బ్యాగుల కేటాయింపులు, వాహనాల ఏర్పాటు, హమాలీలు, ఆర్ ఎస్ కె లలో మౌలిక వసతులు పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, సిపివో ఎల్. అప్పలకొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా పంచాయితీ అధికారి బి. శ్రీనివాస రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎండీ అలీముల్లా, జిల్లా హార్టీకల్చర్ అధికారి బి. సుజాత కుమారి , తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం

**శిలాఫలకాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే**

**పత్తికొండ అక్టోబర్ 14సూర్య న్యూస్** నియోజకవర్గాని గతంలో పాలించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామాలలో ఏ విధమైన అభివృద్ధి చేసిందని అంటే ప్రజలు శూన్యమని అంటున్నారు. సోమవారం పత్తికొండ మండల పరిధిలోని గ్రామాలలో మరియు పత్తికొండ పట్టణంలో షాధిఖాన రోడ్ నందు పల్లె పండుగ కార్యక్రమంలో పత్తికొండ శాసనసభలు శాసనసభ్యులు కెఈ.శ్యాంకుమార్ పాల్గొని ముందుగా చక్కరాళ్ళ గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డుని ప్రారంభించారు. అదేవిధంగా చెక్కరాళ్ల,దూదేకొండ,పత్తికొండ నందు దాదాపుగా 30 లక్షల సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు.జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన బోధించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.విద్యార్థులతో పాటు డిజిటల్ క్లాసులను వీక్షించారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా ఎదుగుతుందనే విశ్వాసం ఉందని అన్నారు.అనంతరం వారు



మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా దోచేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయిలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పత్తికొండ మండలానికి 13 వర్క్ లకు 69.5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సాంబశివరెడ్డి. ఎంపీటీసీ పత్తికొండ రాజు.తిమ్మరాజు. మునినాయుడు. రంగప్ప.బిటి గోవిందు. పత్తికొండ సర్పంచ్ కొమ్మ దీపిక రంగప్ప.ఏపీ డి.పకీరప్ప.ఇరిగేషన్ ఏవి వెంకటేశ్వర్లు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహులు.ఏపీవో వెంకటేశ్వర్లు. జిలాను.వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 15 అక్టోబర్, 2024

## సచివాలయ ఏఎన్ఎం లను ఆరోగ్యశాఖ
# పరిధిలోకి తీసుకురావాలి

**యునైటెడ్ మెడికల్ %డ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు**

**తూర్పుగోదావరి/ దేవీపట్నం అక్టోబర్ 14 సూర్య న్యూస్** యునైటెడ్ మెడికల్ %డ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సచివాలయ ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించి, డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జె. నరసింహ నాయక్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినదిఈ సందర్భంగా ఏపీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీరజ, నాగ వరలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభారాణి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రతన్ రాజు,ఏపీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డు హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ప్రభారాణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నీరజ నాగ వరలక్ష్మి మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచిన సచివాలయ ఏఎన్ఎంలను తక్షణమే తమ మాతృ సంస్థ అయినటువంటి ఆరోగ్య శాఖపరిధిలోకి తేవాలని, హెల్త్ ఎంప్లాయిస్ కి అమలు చేసే 35 క్యాజువల్ లీవ్స్ ఏఎన్ఎంలు కూడా అమలు చేయాలని, 60 రకాల మొబైల్ యాప్స్ లో పనిచేస్తున్న భారాన్ని తగ్గించాలని, గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఏఎన్ఎం లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఇచ్చినట్టుగా అన్నిచోట్ల వేసే అవకాశం లేదా బయోమెట్రిక్ పద్ధతికి వెసులుబాటు కల్పించాలని, యూనిఫాం అలవెన్స్, వ్యాక్సిన్ క్యారియర్ ట్రాన్స్ పోర్ట్ అలవెన్సులు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాలలోని పి.హెచ్.సి, సి.హెచ్.సి లలో ఏఎన్ఎంలకు రాత్రి షిఫ్టులు వేయడం మానుకోవాలని, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తయిన వారికి ఎం.పి.హెచ్.ఏ (ఎఫ్) ప్రమోషన్లు కల్పించాలని, ఏఎన్ ఎం జాబ్ చార్ట్ ప్రకారం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు మాత్రమే పని చేయించాలని, ఆదివారాలు, పండుగ సెలవుల్లో డ్యూటీలు వెయ్యరాదని, సెలవు మంజూరు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల శ్రీనివాసరావు, ఎండి.ఇబ్రహీం, సిహెచ్. ఉషా, బి.రాణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







## పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో
# 15 అర్జీల స్వీకరణ

**చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్14 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 15 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.



## ఇంటి నుండి తప్పిపోయిన ఇద్దరు పిల్లలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన
# మూడవ పట్టణ పోలీసులు

**3 గంటల్లోనే చేధన... కర్నూలు త్రీ టౌన్ పోలీసులను, ఆటో డ్రైవర్ల ను**
**అభినందించిన ..జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**
**చిన్న పిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి ...జిల్లా ఎస్పీ**



**కర్నూలు అక్టోబర్ 14సూర్య న్యూస్ :** మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని మారుతి మెగాసిటి శ్రీ నిధి అపార్ట్ మెంట్ నుండి ఇద్దరు పిల్లలు రూ. 10 నోటు తీసుకొని జామకాయలు కొనుక్కోవడానికి ఉదయం 7.30 గంటలకు ఇంటి నుండి బయటకు వచ్చి కనిపించకుండా పోయారు.

**తప్పిపోయిన పిల్లల వివరాలు:-** 1).ఎమ్. అభినవ్ రెడ్డి ( 6 yrs) 2).సి. హరిచరణ్ ( 5 yrs) తండ్రి ఉద్యోగ రీత్యా బయటకు వెళ్ళి పోయాడు. తల్లి గృహిణి ఇంటిలో ఉన్నది. ఎంతసేపటికి పిల్లలు ఇంటి కి రాలేదని గమనించి కర్నూలు మూడవ పట్టణ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు త్రీ టౌన్ సిఐ మురలీ ధర్ రెడ్డి, కర్నూలు త్రీ టౌన్ ఎస్సై మన్మథ విజయ్ మరియు పోలీసు బృందాలుగా ఏర్పడి ఆ పిల్లల కు సంబందించిన సమాచారాన్ని పోలీసు వాట్సాప్ గ్రూపులలో మరియు ఆటోడ్రైవర్ల కు సమాచారాన్ని చేరవేశారు.కర్నూలు త్రీ టౌన్ పరిధిలో ఉండే సి. క్యాంపు ఎంప్లాయిస్ కాలనీ మహిళలు ఈ పిల్లలను గుర్తుబట్టారు.ఆ పిల్లలు చదివే మాంటి స్సోరి స్కూల్ ఆటో డ్రైవర్లకు (ఉపేంద్ర నాయక్ - ఆరోరా నగర్, యు. బుజ్జి %-% మాంటిస్సోరి స్కూల్ ,బాలరాజు %-% మాంటిస్సోరి స్కూల్ ) సమాచారాన్ని అందించారు. కర్నూలు త్రీ టౌన్ పోలీసులు , ఆటో డ్రైవర్ల సహాయంతో కర్నూలు ఆరోరా నగర్ , జమ్మిచెట్టు దగ్గర ఇద్దరు పిల్లలను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు ఉదయం 11 గంటలకు కౌన్సిలింగ్ చేసి పిల్లలను అప్పగించారు.వెంటనే స్పందించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులను, ఆటో డ్రైవర్లను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు. ఆటో డ్రైవర్లను కర్నూలు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ లో కర్నూలు త్రీ టౌన్ పోలీసులు శాలువతో సన్మానించి అభినందించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.తల్లి దండ్రులు మాటలు వచ్చే చిన్న పిల్లలకు వారి మొబైల్ నంబర్లు, ఇంటి అడ్రస్, తల్లి దండ్రుల పేర్లు తెలిసే విధంగా తర్ఫీదు, అవగాహన చేయాలన్నారు. చిన్న పిల్లలు తప్పి పోకుండా తల్లిదండ్రులకు సంబందించిన సమాచారాన్ని మొబైల్ వివరాలు, అడ్రస్ గాని వారి జేబులలో ఉంచాలని, తల్లి దండ్రులు చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.

# తిరుమలకు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులతో టీటీడీ ఈఓ శ్రీ జె.శ్యామల రావు**

**తిరుమల అక్టోబరు 14 సూర్య న్యూస్** తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈఓ శ్రీ జె.శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ 48 గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు.2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు, తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్తు అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య శాఖ అంబులెన్సు లను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలనీ, ఘాట్ రోడ్డులలో జేసీబీ, ట్రక్కులు, ట్రాక్టర్లు తగిన సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్ని మాపక సిబ్బంది వేగంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో టీటీడీ జేఈఓలు గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఎన్సిసి క్యాడెట్లు చిల్కా సరస్సులో సాహసయుక్త
# ప్రయాణం విజయవంతం

**ఐఎన్ఎస్ చిల్కా వద్ద ఎన్సిసి క్యాడెట్లు 202 కిలోమీటర్ల సైలింగ్ ఎక్స్పెడిషన్ను పూర్తి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 14 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఎన్సిసి క్యాడెట్లు చిల్కా సరస్సులో సాహసయుక్త ప్రయాణాన్ని విజయవంతంగా ముగించారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణకు చెందిన 105 మంది నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సిసి) క్యాడెట్లు, చిల్కా సరస్సులో ఒక సవాలుతో కూడిన సైలింగ్ ఎక్స్పెడిషన్ను విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమం ఎన్సిసి డైరెక్టరేట్ ఎపి మరియు టి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 4, 2024 వరకు జరిగింది, లెఫ్టినెంట్ కమాండర్ అక్షయ్ అరుణ్ క్యాంప్ కమాండెంట్గా, లెఫ్టినెంట్ సంజీత్ రాత్రే ట్రైనింగ్ ఆఫీసర్గా నాయకత్వం వహించారు. ఈ క్యాడెట్లు, 9 మంది సర్వీస్ సిబ్బంది మరియు 8 మంది సివిలియన్ సిబ్బంది సహకారంతో, నాలుగు డీకే వీలర్స్ మరియు ఒక జెమినీ భద్రతా పడవతో విశాలమైన చిల్కా సరస్సును సవరిస్తూ, 202 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేశారు. వారు ప్రతి రోజూ 20 నుండి 25 కిలోమీటర్ల లక్ష్యాలను సాధించారు. ఈ శిబిరం క్యాడెట్లకు సైలింగ్ సాంకేతికతలు, జట్టు పని మరియు భద్రతా నిబంధనలు నేర్పించడానికి రూపొందించబడింది, సముద్రంలో అప్రతీకిత పరిస్థితులకు సన్నద్ధంగా ఉండేందుకు. ప్రయాణం మొత్తం కాలంలో, క్యాడెట్లకు జీవజాకెట్లు మరియు పనితీరు విధానాలపై భద్రతా అవగాహన కల్పించబడింది. ప్రతికూల గాలులు ఉన్నప్పుడు, క్యాడెట్లు నావలను పడవల ద్వారా ముందుకు నడపడానికి రోజువారీ శిక్షణ పొందారు. శారీరకంగా కష్టమైనప్పటికీ, క్యాడెట్లు ఉత్సాహాన్ని కొనసాగించారు, స్నేహభావం మరియు ధైర్యాన్ని ప్రదర్శించారు.ఈ ఎక్స్పెడిషన్ రక్షణ రంగంలో భవిష్యత్తు ఆశయాలను కలిగించడానికి మరియు నావికా సిబ్బంది ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకునే అవకాశాన్ని అందించడమే లక్ష్యం. ఈ ప్రయాణంలో క్యాడెట్లు ధైర్యం, జట్టు పని మరియు సాహసమైన ఆత్మను ప్రదర్శించారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 14 సూర్య న్యూస్** గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మండల ఎంపీపీ సునీత పేర్కొన్నారు. సోమవారం పల్లె పంగుగ వారోత్సవాలు సందర్భంగా ఉపాధి హామి పథకం నిధులతో పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపేట్టే అభివృద్ధి పనులకు బీకేఎస్ మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి అధ్యక్షతన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజలకు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, నీటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు చే పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాపీసర్ శ్రీదేవి, ఏపీడీ అనూరాధ, ఎంపీడీఓ సల్మాన్ రాజు, పీఆర్ ఏఈ మద్దిలేటి, ఆర్డబ్ల్యూ ఏఈ నాగేంద్ర, ఈఓఆర్డీ సదాశివం, ఏపీఓ పోలేరయ్య, పంచాయతీ సెక్రటరి శ్రీనివాసులు, ఈసీ శివ రామక్రిష్ణ. పసుపుల శ్రీరామిరెడ్డి. బుల్లే నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నాయకులను తయారు చేస్తున్నది ఈవీఎంలే..!

**ఎన్నికల కమిషన్ కు బాధ్యత లేదా**
**వైఎస్ఆర్సిపి పార్టీ 2029 కోరుతోంది బ్యాలెట్ పద్ధతి**
**పేపర్ పేపర్ బ్యాలెట్ పైన మాకు నమ్మకం:**
**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు అక్టోబర్ 14 సూర్య న్యూస్** ప్రపంచంలో 18 దేశాల్లో మినహా దేశంలోనూ ఈవీయం ద్వారా ఎన్నిక జరగడం లేదని స్థానిక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశంలో మాత్రం ఈ వి యం ల ద్వారా ద్వారా ఎన్నికలు జరపడం, అందులోనూ ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తూ ఇబ్బంది గురిచేయడం ఇది బాధాకరం అన్నారు. హర్యానా, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఇదే పద్ధతిలో నాయకులను ఎన్నుకున్నారని విమర్శించారు. 2029 ఎన్నికల్లో కచ్చితంగా పేపర్ బ్యాలెట్ను అనుసరించకపోతే ఇక ఏ రాజకీయ నాయకుడు పోటీ చేయాల్సిన అవసరమే లేదన్నారు. ఎందుకంటే ఈవీఎంలను నియంత్రించే శక్తి వాళ్ళకు ఉన్నప్పుడు ఇతర పార్టీలు సైలెంట్ గా ఉండడమే మేలని, నిర్ణయాధికారం వాళ్లే తీసుకొని గెలిచేది వాళ్లే అనుకున్నప్పుడు ఎలా అని ప్రశ్నించారు. ఇది భారతదేశానికి అవమానమని,పేపర్ బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్పర్సన్ భీముని పల్లి లక్ష్మి దేవి నాగరాజు,పోరెడ్డి నరసింహారెడ్డి వరికూటి ఓబుళరెడ్డి,సురేష్, కౌన్సిలర్స్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చిన టిడిపి నాయకులు

**రోడ్డు గుంతలో పడి అదుపు తప్పిన కారు స్పందించి టిడిపి నాయకులు**



**గోనెగండ్ల అక్టోబర్ 14 సూర్య న్యూస్** కోడుమూరు – ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో వేముగోడు గ్రామం సమీపంలో ఏర్పడిన గుంతల వలన TS 10FB 0037 ది 3 అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడింది. అందులో ఉన్న వారికి ప్రాణాపాయం లేకపోయినా స్వల్పంగా గాయాలయ్యాయి.ఈ ఘటనకు చలించిన వేముగోడు, తిప్పనూర్ గ్రామాల టిడిపి యువ నాయకులు ఎమ్మిగనూరు శాసన సభ్యులు బి.వి జయ నాగేశ్వరరెడ్డి ఇచ్చిన స్ఫూర్తి తో ఆ గుంతలకు కంకర, మట్టి వేసి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు.త్వరలో మన ఎమ్మిగనూరు శాసన సభ్యులైన బీవీ ని కలిసి ఈ రోడ్డు పరిస్థితి గురించి చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేముగోడు టిడిపి గ్రామ అధ్యక్షుడు నరసింహులు, తిప్పనూర్ టిడిపి గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, దస్తగిరి, పెద్దయ్య, అల్లిపీరా, రహంతుల్లా, సోమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో అట్టహాసంగా అన్న క్యాంటీన్ ప్రారంభం

**అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల అక్టోబర్ 14సూర్య న్యూస్**

ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ లను




సోమవారం సాయంత్రం ప్రారంభించిందని. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలో "అన్న క్యాంటీన్" ప్రారంభోత్సవం అట్ట హాసంగా నిర్వహించడం జరిగిందని . పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా , గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, ప్రజలకు భోజనం వడ్డించి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100, రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించటం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చి వారికి



అన్నీ విధాలుగా అండగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనూ నంద్యాల పట్టణంలోనూ అన్న క్యాంటీన్ లను ప్రారంభించామన్నారు.పూటకు కేవలం రూ. 5/- లకే పేదల కడుపు నింపే "అన్న క్యాంటీన్ల" ప్రారంభంతో నంద్యాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు

**ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం: మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్** ...ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టోలోని ప్రతీ హామీని నెరవేరుస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఈ నాలుగు నెలల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి,



లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎన్డీయే ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ నెల 1వ తేదీన ఇంటి వద్దకే వెళ్లి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్లను అందిం చామని గుర్తు చేశారు.ఎన్డీయే ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, పేదల కడుపు నింపే ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాభి , నాగార్జున , బుజ్జి , నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి , 2 టౌన్ సిఐ ఇస్మాయిల్ మరియు మున్సిపల్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు ఎన్ఎండి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.